
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల నొప్పులకు పసమూలికలతో వైద్యసేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు
జాతీయ తెలుగు దిన పత్రిక
website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com
Published from mahabub nagar సంపుటి :26 సంచిక :86 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు గురువారం 06 ఆగస్టు 2026 పేజీలు :12 వేల రూ5 /-




## భద్రతా బలగాలు సంయమనంతో ఉండాలి..

### జెన్ జీ నిరసనలపై సుప్రీం కోర్టు

**ఇంటర్నెట్ డెస్క్:** 'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. జులై 20న 'సంసద్ చలో' మార్చ్‌లో హింసను ప్రేరేపించిన నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు తమ వాదన వినిపిస్తూ నిరసన సమయంలో హద్దుమీరిన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రమాదకరమై ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హెచ్చరించారు. అయితే, నిరసనకారుల సమస్యను 'వినడమే' బలమైన ఆయుధమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా - మిగతా3లో

## తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి

### జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కు సీఎం రేవంత్ రెడ్డి వినతి
### ప్రక్రియ ప్రారంభిస్తాం - కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్

**ఢిల్లీ, ఆగస్టు 5(స్పైన్యూస్)** ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్ శక్తికి పంపిన లేఖ విషయాన్ని ముఖ్యమంత్రి జల్‌శక్తి మంత్రితో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి



గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మించే అంశంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ - మిగతా3లో

## ఫేక్ NOC లపై విచారణ జరుగుతోంది




అభిలాష అభినవ్

**హైదరాబాద్:** ఇంటర్మీడియట్ కాలేజీలకు ఫైర్ ఛీూజ కంపల్సరీ చేశామని ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డుకు వచ్చిన కొన్ని ఫైర్ ఛీూజలను హైడ్రాతో సంప్రదించి పరిశీలించగా, కొన్ని సర్టిఫికెట్లు బోగస్‌గా ఉన్నట్లు గుర్తించామన్నారు. హైడ్రాకు వచ్చిన దరఖాస్తుల వివరాలు ఇంటర్మీడియట్ బోర్డుకు అందడంతో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఫేక్ ఛీూజల వ్యవహారంపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత ఎన్ని నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారనే విషయం స్పష్టమవుతుందని తెలిపారు.

**ఫేక్ NOC\పై కఠిన చర్యలు**

నకిలీ ఫైర్ ఛీూజల విషయంలో హైడ్రా, ఇంటర్మీడియట్ బోర్డు సీరియస్‌గా ఉన్నాయని అభిలాష అభినవ్ వెల్లడించారు. ఈ వ్యవహారంపై ఇంటర్మీడియట్ బోర్డు స్థాయిలో అంతర్గత విచారణ కూడా చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీలపై - మిగతా3లో

## టీ కాంగ్రెస్ లో పట్టభద్రుల ఎన్నికల వేడి



**హైదరాబాద్, ఆగస్టు 5 :**తెలంగాణ రాజకీయం ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న కీలకమైన ఎన్నికలు కావడం, విద్యావంతులు, ఉద్యోగుల నాడిని ప్రతిబింబించే పోరు కావడంతో అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇటీవల జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలోనూ ఎమ్మెల్సీ ఎన్నికల సమరసన్నాహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏదేమైనా రెండు స్థానాల్లోనూ గెలిచి తీరాల్సిందేనని, విజయం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పార్టీ అధిష్టానం ముఖ్యనేతలకు స్పష్టమైన టార్గెట్ నిర్దేశించింది. అధికార పార్టీ తరఫున రేసులో నిలిచి ఎమ్మెల్సీగా సభలో అడుగుపెట్టేందుకు సీనియర్లు, యువ నేతలు తీవ్రస్థాయిలో పోటీపడుతున్నారు. పోటీకి దిగేందుకు ఆశావహుల సంఖ్య భారీగా ఉండటంతో కాంగ్రెస్ అధిష్టానానికి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. మహబూబ్‌నగర్ -- హైదరాబాద్ -- రంగారెడ్డి పట్టభద్రుల స్థానానికి ఆశావహులు భారీగా ఉన్నారు. ఇక రాజధాని నగరం పరిధిలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ -- హైదరాబాద్ -- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు కాంగ్రెస్‌లో గట్టి పోటీ నెలకొంది. ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన సంఘాల్లో పట్టున్న పలువురు ముఖ్య నేతలు తమవంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధిగా గుర్తింపు ఉన్న హర్ష వర్ధన్ రెడ్డి విద్యావంతుల మద్దతు తనకే ఉందనే ధీమాతో ఉన్నారు. సామ - మిగతా3లో

## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

- డయల్ 112తో అన్ని సేవలు
- ఒకే నంబర్‌తో పోలీస్, అంబులెన్స్, ఫైర్ సేవలు
- హైదరాబాద్‌లో కొత్త కాల్ సెంటర్‌ను ప్రారంభించిన డీజీపీ
- కాలర్ లొకేషన్‌ను గుర్తించి వెంటనే ఆయా సేవలకు సమాచారం
- సమీప బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకునేలా చర్యలు
- ఏడాది పొడవునా 24 గంటలు 112 సేవలు అందుబాటులో
- అత్యవసర సేవల్లో ఏఐ వినియోగాన్ని పెంచనున్నట్లు డీజీపీ వెల్లడి




తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి - మిగతా3లో

## సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

- ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్
- రూ.1 లక్ష పూచీకత్తుతో పాటు పలు షరతులు విధించిన ఏసీబీ కోర్టు
- యూకే, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు గ్రీన్ సిగ్నల్
- సెప్టెంబర్ 18లోగా పాస్‌పోర్ట్ తిరిగి ఇవ్వాలని ఆదేశం



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది.

## పార్లమెంట్‌లో గందరగోళంపై కేంద్రం సమాలోచనలు..

### ప్రత్యేక సమావేశాలకు ఛాన్స్!

**ఢిల్లీ:**పార్లమెంట్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు కేంద్రం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని రాహుల్ ఛాంబర్‌లో సుమారు 50 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ తదతర ముఖ్యులు పాల్గొన్నారు.

**ఆ అభ్యర్థనను తిరస్కరించిన రాహుల్**

ఈ భేటీలో వివాదాస్పద డీలిమిటేషన్ బిల్లు, ఫారిన్ కంట్రిబూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ సవరణ బిల్లుపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు సమాచారం. అయితే.. రిజిజు అభ్యర్థనను రాహుల్ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరంలో జరిగిన విరాళాల చోరీ ఆరోపణలపై చర్చ, అలాగే ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యకు సంబంధించి హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేసే వరకు సభలో కార్యకలాపాలను అడ్డుకుంటామని రిజిజుతో రాహుల్ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాహుల్‌తో భేటీ అనంతరం కిరణ్ రిజిజు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ సహా ఇతర విపక్ష నేతలతోనూ రిజిజు భేటీ అయ్యే అవకాశముంది.




సభ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా దృష్టి సారించిన కేంద్రం.. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది. కాగా.. జులై 20న వర్షాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి 13వ రోజుకు చేరగా.. ఇప్పటివరకు ప్రశ్నోత్తరాలకు సమయం కేటాయించకపోవడం గమనార్హం. ఈ నిరసనలపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్లకార్డులతో వెల్‌లోకి రావడం సభా గౌరవానికి మంచిది కాదని హితవు పలికారు. అయితే.. సభలో గందరగోళం మధ్యే ఎలాంటి చర్చలు లేకుండా 5 కీలక బిల్లులు ఆమోదం పొందాయి.

**ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల దిశగా..**

ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు సజావుగా సాగనందున కేంద్ర ప్రభుత్వం - మిగతా3లో

## మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదు

హరీష్ రావు




**హైదరాబాద్:**తెలంగాణ భవన్లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఈనెల 18న హైదరాబాద్ వేదికగా జీఆర్ఎంబీ (+=వీదీ) సమావేశం జరగబోతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చెరో ఎజెండాను సిద్ధం చేసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మౌనం చూస్తుంటే... జీఆర్ఎంబీ సమావేశం కేవలం ఏపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందా? అనే అనుమానం కలుగుతోంది. ఎజెండా వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా తెలంగాణ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఏపీ ప్రతిపాదించిన అంశాలు చూస్తే తెలంగాణ ఆత్మగౌరవం ఉన్న ప్రతి ఒక్కరి కడుపు మండక మానదు. రక్తం మరిగిపోక తప్పదు. తెలంగాణ - మిగతా3లో

# సంపాదకీయం

## గేమ్ ఛేంజర్ కానున్న సముద్ర మంథన్

ముడిచమురు, సహజవాయువు (గ్యాస్) అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు భారత్ కీలక అడుగు వేసింది.సముద్రగర్భంలో దాగి ఉన్న చమురు, గ్యాస్ నిల్వలను వెలికితీయడమే లక్ష్యంగా రూ.84,084 కోట్ల అంచనా వ్యయంతో 'సముద్ర మంథన్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ పథకం'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ఈ పథకం కింద సముద్రంలోని అత్యంత లోతైన, ప్రమాదకర ప్రాంతాల్లో చమురు, గ్యాస్ అన్వేషణ కోసం తవ్వే బావులకు అయ్యే ఖర్చులో సగం లేదా గరిష్ఠంగా రూ.650 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం నేరుగా బడ్జెట్ ద్వారా భరించనుంది.ఈ పథకం కింద వచ్చే ఐదేళ్లలో, అంటే 2031 నాటికి, సముద్రగర్భంలో సుమారు 60 లోతైన, అత్యంత లోతైన బావులు తవ్వేందుకు రూ.43,200 కోట్లు కేటాయించారు.ఒక్కో బావికి గరిష్ఠంగా రూ.650 కోట్ల వరకు వ్యయం చేయనున్నారు. అలాగే ఆఫ్‌షోర్ ప్రాంతాల్లో సీస్మిక్, జియోలాజికల్ సర్వేలు నిర్వహించి చమురు, గ్యాస్ నిల్వల అవకాశాలను గుర్తించేందుకు రూ.28,534 కోట్లు వెచ్చించనున్నారు.సముద్రంలో లభించే చమురు, గ్యాస్‌ను తీర ప్రాంతాలకు తరలించేందుకు గ్యాస్ పైప్‌లైన్‌లు, ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.10,000 కోట్లు ఖర్చు చేయనున్నారు.అదనంగా ఆఫ్‌షోర్ రంగానికి అవసరమైన యంత్రాలు, సేవలు అందించే పారిశ్రామిక జోన్‌ల అభివృద్ధికి రూ.2,000 కోట్లు కేటాయించారు.లోతైన సముద్ర ప్రాంతాల్లో చమురు అన్వేషణలో విజయవంతం కాకపోతే భారీ పెట్టుబడులు వృథా అవుతాయనే భయంతో ప్రైవేట్ కంపెనీలు ఇప్పటివరకు ఈ రంగానికి దూరంగా ఉన్నాయి.చమురు నిల్వలు ఉన్నట్లు నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే తొలిసారిగా ప్రభుత్వం స్వయంగా బడ్జెట్ నిధులతో ఈ అన్వేషణలోని రిస్క్‌ను భరించేందుకు ముందుకొచ్చింది.చిన్న మొత్తాల్లో చమురు నిల్వలు లభించినా వాటిని వాణిజ్యపరంగా వినియోగించుకునేలా ప్రభుత్వ సాయంతో ఉమ్మడి పైప్‌లైన్‌లు, ప్రాసెసింగ్ మౌలిక వసతులు అభివృద్ధి చేయనుంది. దీంతో కంపెనీలపై పడే మౌలిక సదుపాయాల ఖర్చు గణనీయంగా తగ్గనుందగత పదేళ్లలో దేశంలో ముడిచమురు అవసరాల కోసం దిగుమతులపై ఆధారపడటం 77 శాతం నుంచి 88 శాతానికి పెరిగిందిఅలాగే దేశ అవసరాల్లో సగానికి పైగా సహజవాయువు కూడా దిగుమతుల ద్వారానే వస్తోంది.'సముద్ర మంథన్' పథకం ద్వారా ప్రతి ఏడాది 10 నుంచి 15 మిలియన్ టన్నుల అదనపు చమురు ఉత్పత్తి సాధించి, దిగుమతులను 3 నుంచి 5 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.భారత్‌లో చమురు, గ్యాస్ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 1997 నుంచి విధానాలను క్రమంగా సరళీకరిస్తోంది.ఇందులో భాగంగా 2016లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ పాలసీ , ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీలను ప్రవేశపెట్టింది.అలాగే 2025 ఏప్రిల్‌లో అమల్లోకి వచ్చిన ఆయిల్ ఫీల్డ్స్ సవరణ చట్టం ద్వారా పన్నులు, లీజు విధానాలను మరింత సులభతరం చేసింది.ఇంధన అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు భారత్ తన చమురు అన్వేషణను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ సుమారు 18 నుంచి 20 బిలియన్ డాలర్ల భారీ వ్యయంతో లోతైన సముద్ర గర్భంలో డ్రిల్లింగ్ చేసేందుకు ప్రపంచవ్యాప్త టెండర్లను ఆహ్వానించింది. ఐదేళ్ల కాల పరిమితితో అత్యాధునిక డ్రిల్‌షిప్‌లు, సెమీ-సబ్ మెర్సిబుల్ రిగ్‌లను అద్దెకు తీసుకోవడమే ఈ టెండర్ ప్రధాన ఉద్దేశం. ఓఎన్‌జీసీ తన అన్వేషణ ప్రణాళికను కేవలం పాత బేసిన్‌లకే పరిమితం చేయకుండా, కొత్త సరిహద్దులను వెతుకుతోంది. ప్రస్తుతం చమురు ఉత్పత్తి అవుతున్న కృష్ణ-గోదావరి బేసిన్‌లో కార్యకలాపాలను ముమ్మరం చేయడంతో పాటు, ఇప్పటివరకు పెద్దగా అన్వేషించని అండమాన్, నికోబార్ దీవుల సమీపంలోని అత్యంత లోతైన జలాలపై దృష్టి సారించింది. ఈ ప్రాజెక్టులోని సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ చమురు దిగ్గజాలైన ఎక్సాన్‌మొబిల్, బీపీ, టోటల్ ఎనర్జీస్, పెట్రోబ్రాస్‌ల సహకారాన్ని ఓఎన్‌జీసీ కోరుతోంది. ముంబైలో జరిగిన ప్రీ-బిడ్ సమావేశానికి ఇప్పటికే డజనుకు పైగా అంతర్జాతీయ సంస్థలు హాజరవ్వడం ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను చాటిచెబుతోంది. రష్యా చమురుపై పెరిగిన మొగ్గు.. ఒకవైపు స్వదేశీ అన్వేషణ జరుగుతుండగానే, మరోవైపు తక్షణ అవసరాల కోసం భారత్ రష్యా నుంచి భారీగా ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరియు హోర్ముజ్ జలసంధి వద్ద అంతరాయాల కారణంగా ప్రపంచ సరఫరా తగ్గడంతో, భారత రిఫైనరీలు ఏప్రిల్ డెలివరీ కోసం సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల రష్యా ముడి చమురును కొనుగోలు చేశాయి. ఇది ఫిబ్రవరి నెల కొనుగోళ్ల కంటే రెట్టింపు కావడం గమనార్హం. అమెరికా ఇచ్చిన తాత్కాలిక మినహాయింపులు కూడా రష్యా నుంచి చమురు సేకరణ పెరగడానికి మార్గం సుగమం చేశాయి.సంస్కరణలకు కొనసాగింపుగానే ఇప్పుడు 'సముద్ర మంథన్ ఆఫ్‌షోర్ ఎక్స్‌ప్లోరేషన్ పథకం'ను తీసుకొచ్చింది.ఈ పథకం ద్వారా భారత చమురు క్షేత్రాల్లోకి అంతర్జాతీయ ఇంధన దిగ్గజాలను ఆకర్షించడంతో పాటు, దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# ఒడిస్సా సీఎం రేసులో ధర్మేంధ్ర

**భువనేశ్వర్, ఆగస్టు 5:**నీట్ ప్రశ్నపత్రం లీకేజీ, దేశ విద్యావిధానంలో లోపాలపై ఇటీవల కాక్రోచ్ జనతాపార్టీ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నెల రోజులు ఆందోళన చేసింది. మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేసింది. చివరకు మంత్రి ప్రధాని వారించినా వినకుండా పదవికి రాజీనామా చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో మంత్రి పదవికి రాజానీమా చేసిన ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పుడు ఏం చేయబోతున్నారు అన్న ఆసక్తి దేశవ్యాప్తంగా నెలకొంది. ఒడిశా నుంచి కొన్ని సంకేతాలు వస్తున్నాయి. రాజీనామా తర్వాత వచ్చిన ప్రతిస్పందనలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఇటీవల భువనేశ్వర్ ఎయిర్‌పోర్టులో కార్యకర్తలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన గ్రాండ్ వెల్కమ్ రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పాత్రను గురించి కొత్త చర్చ మొదలైంది.నైతిక బాధ్యత తీసుకుని పదవి వదిలినట్లు చెప్పుకుంటున్నా, ఈ నిర్ణయం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని కొందరు భావించారు. కానీ ఒడిశాలో మాత్రం విషయం వేరేలా కనిపిస్తోంది. ఎయిర్‌పోర్టు వద్ద జరిగిన స్వాగతం కేవలం ఆచారం కాదు. అనేక మంది రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరు కావడం ఆయనకు పార్టీలో ఇంకా



బలమైన ఆధారం ఉందని స్పష్టం చేస్తోంది. రాజకీయ వర్గాలు దీన్ని ఆయన రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారే అవకాశంగా చూస్తున్నాయి.ప్రధాన్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చే అవకాశం ఉందని స్థానిక స్థాయిలో చర్చలు మొదలైంది. ఇది కొందరు స్థానిక నేతల్లో కలవరాన్ని కలిగిస్తోంది. 2024లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆయన సీఎం అభ్యర్థిగా బలంగా ఉన్నప్పటికీ అధిష్ఠానం వేరే నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ ఆ చర్చలు తలెత్తడం సహజం. అయితే వెంటనే మార్పు జరగడం సులభం కాదని పరిశీలకులు చెబుతున్నారు. ప్రస్తుత నాయకత్వం, సామాజిక సమీకరణలు, యువత అభిప్రాయం వంటి అంశాలు ఇందులో పాత్ర పోషిస్తాయి.ఇప్పటికీ అధికారికంగా ఏమీ స్పష్టం కాలేదు. ఆయనను కొంతకాలం విశ్రాంతి తీసుకునేలా చేయడం, పార్టీ సంస్థాగత పనుల్లో నియమించడం లేదా రాష్ట్ర రాజకీయాల్లో క్రమంగా పెద్ద పాత్ర ఇవ్వడం వంటి ఎంపికలు ముందున్నాయి. ఒడిశా బీజేపీలో ఆయనకు ఉన్న ప్రభావం, ఎమ్మెల్యేల మద్దతు బలంగా ఉన్నప్పటికీ, అంతిమ నిర్ణయం కేంద్ర అధిష్ఠానం చేతుల్లోనే ఉంది. ఆ నిర్ణయం ఎలా ఉంటుందనేది రాష్ట్రంలో అధికార సమీకరణలను, అంతర్గత సమతుల్యతను ప్రభావితం చేస్తుంది.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఢిల్లీలో ఒక అధ్యాయం ముగిసినట్లు కనిపించినా, ఒడిశాలో మరో అధ్యాయం తెరవడానికి దారి తీస్తోంది. ఎయిర్‌పోర్టు స్వాగతం ఆ సంకేతాలను బలపరుస్తోంది. అయితే ఆయన రాష్ట్ర రాజకీయాల్లో ఎంత వరకు కీలకమవుతారు, సీఎం పాత్ర వైపు అడుగులు పడతాయా అనేది కేవలం సమయం, అధిష్ఠానం నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది

# యాక్టివ్ పాలిటిక్స్ లోకి నల్లారి...

**హైదరాబాద్, ఆగస్టు 5:**ఏపీ బీజేపీలో చాలామంది నేతలు ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీ నేతలు బాగానే గెలిచారు. 8 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీ నుంచి విజయం సాధించారు. మరో ముగ్గురు ఎంపీలు సైతం ఉన్నారు. ఒక రాష్ట్ర మంత్రి తో పాటు కేంద్ర మంత్రి కూడా ఉన్నారు.. ఎందరు ఉన్న బిజెపి పెద్దగా సౌండ్ చేయడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లైన్ లోకి వచ్చారు. ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్రాల మధ్య జలవివాదం గురించి మాట్లాడారు. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. జలవివాదాలు విషయంలో ఎటువంటి మొహమాటలకు పోవద్దని.. పక్క రాష్ట్రాలతో చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరం అనుకుంటే పోరాటం చేయాలని కూడా పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన సాహేతుకంగా జరగలేదని.. అప్పట్లోనే జల పంపకాలు చేపడుతూనే వివాదాలు పరిష్కరించుంటే ఇంతవరకు పరిస్థితి వచ్చి ఉండేది కాదు అని అభిప్రాయపడ్డారు కిరణ్ కుమార్ రెడ్డి.ఉమ్మడి రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన స్వచ్ఛందంగా తప్పుకోవడంతో.. స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే ఆయన హయాంలోనే రాష్ట్ర విభజన జరిగింది. దానిని తీవ్రంగా వ్యతిరేకించారు కిరణ్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేసారు. సొంతంగా సమైక్యాంధ్ర పార్టీని ఏర్పాటు చేశారు. కానీ అది అంతగా వర్కౌట్ కాలేదు. చివరకు బిజెపిలోకి వచ్చి ఆ పార్టీ తరపున మొన్నటి ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఉన్నట్టుండి మీడియా ముందుకు వచ్చి రాష్ట్ర విభజన సమస్యలు, జలవివాదాలు గురించి ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ప్రస్తుతం గోదావరి తో పాటు కృష్ణా జలాలకు సంబంధించి వివాదాలు నడుస్తున్నాయి. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం ఉంది. ఆపై పోలవరం ప్రాజెక్టు విషయంలో ఒడిస్సా తో పాటు చత్తీస్గఢ్ తో కూడా వివాదం నడుస్తోంది. వాటన్నింటినీ పరిష్కరించుకోవాలని ఏపీ ప్రభుత్వానికి కిరణ్ కుమార్ రెడ్డి సూచించడం గమనార్హం. అవసరం అనుకుంటే కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా మాట్లాడాలని సూచిస్తున్నారు కిరణ్. ఎన్నికల వరకు మాత్రమే పొత్తు కానీ.. పార్టీలు, ప్రభుత్వం వేరు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అయితే



చాలా రోజులకు కిరణ్ కుమార్ రెడ్డి ముందుకు రావడం గమనార్హం. రాష్ట్రం కోసం కీలక సూచనలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే రాజ్యసభ ఎన్నికల సమయంలో కిరణ్ కుమార్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ వివిధ సమీకరణల్లో ఆయనకు పదవి దక్కలేదు. ఇప్పుడు ఆయన పొలిటికల్ గా యాక్టివ్ అవుతారన్న టాక్ వినిపిస్తోంది. అందులో భాగంగానే సరిహద్దు జలాల వివాదంపై మాట్లాడుతున్నారని ప్రచారం సాగుతోంది. మరి చూడాలి ఆయన పాత్ర ఎలా ఉండబోతుందో.

# మళ్లీ తెరపైకి కావేరి అంశం...

**బెంగళూరు, ఆగస్టు 5:**ఈ సమస్య ఇప్పటిది కాదు. దశాబ్దాలు నాటిది. ఇంతవరకు పరిష్కార మార్గం దొరకలేదు. పరిష్కరించే బాధ్యత ఎవరూ తీసుకోలేదు.. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చేసుకున్నారు.అందువల్లే ఈ సమస్య మళ్లీ రిపీట్ అయింది. ఈసారి రాచ పుండు మాదిరిగా ఇబ్బంది పెడుతోంది. రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బంది కరమైన వాతావరణానికి కారణమవుతోంది. దక్షిణాది రాష్ట్రాలలో ప్రముఖమైనవి తమిళనాడు, కర్ణాటక. ఈ రెండు రాష్ట్రాల మధ్య కావేరి నదీ జలాల వివాదం చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది.ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. తమిళనాడులో కూడా కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ తో విజయ్ ప్రభుత్వానికి కొనసాగిస్తున్నారు. కావేరి జలాల వివాదం నేపథ్యంలో ఈ రెండు రాష్ట్రాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఈ వివాదం కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారిపోయింది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో అధికార పార్టీకి సపోర్ట్ చేస్తోంది. రెండు రాష్ట్రాలలో నాయకులకు బలమైన సెంటిమెంట్లను కాంగ్రెస్ పార్టీకి ఏం చేయాలో అర్థం కావడం లేదు . ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా సరే కాంగ్రెస్ పార్టీ దుకాణం సర్దుకోవాల్సిందే .ఇటీవల రివర్ రెగ్యులేషన్ కమిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది. దాని ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి రోజు 3500 క్యూసెక్కుల కావేరి నది నీటిని విడుదల చేయాలి. ఈ ఆదేశాలు రావడమే ఆలస్యం కర్ణాటకలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. వర్షాలు లేకపోవడంతో



సరిగ్గా నీటి నిల్వలేదని.. ఇలాంటి సమయంలో నీరు విడుదల చేయడం కష్టమని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే క్లారిటీ ఇచ్చారు. అయితే పరిస్థితి చేయి దాటిపోతున్న నేపథ్యంలో నేరుగా కర్ణాటక వచ్చి శివకుమార్ తో మాట్లాడాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించారు. అయితే కర్ణాటక రాష్ట్రంలో అక్కడి ప్రజలు.. ఇతర సంఘాల నుంచి తిరుగుబాటు విపరీతంగా ఉండడంతో విజయ్ పర్యటనను రద్దు చేసుకోవాలని శివకుమార్ సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కర్ణాటక రాష్ట్రానికి అసలు రావద్దని శివకుమార్ విజయ్ కి సూచించారు.తమిళనాడు రాజకీయాలను కావేరి నది నీటిని వేరుగా చూడడం సాధ్యం కాదు . కావేరి నది నీటి ఆధారంగానే తమిళనాడు రైతులు పంటలు సాగు చేస్తుంటారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కర్ణాటక ఒత్తిడికి తలవంచితే విజయ్ కి తమిళనాడు రాష్ట్రంలో ఇబ్బందికరమైన పరిణామం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలోనే విజయ్ ప్రభుత్వం కావేరి నది జలాల వ్యవహారాన్ని సుప్రీంకోర్టులో తేల్చుకోవాలని భావించింది. మరోవైపు విజయ్ క్యాబినెట్ లో ఉన్న చాలామంది మంత్రులు కర్ణాటక ముఖ్యమంత్రి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. కావేరి నది నీళ్లు విడుదల చేయకపోతే.. విజయ్ తన ప్రభుత్వానికి సంబంధించి కాంగ్రెస్ ఇచ్చిన సపోర్ట్ పై ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అక్కడ మీడియాలో వార్తలు వస్తున్నాయి.తమిళనాడు మంకుపట్టు వీడకపోవడం.. కర్ణాటక ప్రభుత్వం పట్టుదలతో ఉండడంతో కావేరి వివాదం కాంగ్రెస్ పార్టీకి చాలా ఇబ్బందికరంగా మారింది. కర్ణాటక ముఖ్యమంత్రి పై స్థానిక రైతులు.. బిజెపి.. జెడిఎస్ పార్టీల నుంచి ఒత్తిడి వస్తోంది. ఒకవేళ కర్ణాటక రాష్ట్రం నుంచి తమిళనాడుకు కావేరి నది జలాలు విడుదల చేస్తే మాత్రం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తుడిచి పెట్టుకోపోయే ప్రమాదం ఉంది. అందువల్లే ఓటు బ్యాంకు ను కాపాడుకోవడానికి.. బిజెపి వేసిన ఉచ్చు నుంచి రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంది. దీనికి తోడు ఇటీవల శివకుమార్ ఆధ్వర్యంలో తమిళనాడు ప్రభుత్వం ప్రతిపాదించిన మేకదాటు ప్రాజెక్టును ఏకపక్షంగా వ్యతిరేకించారు. దీంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం మరింత పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రాంతీయ సెంటిమెంట్లు అధికంగా ఉంటాయి.. ఈ సెంటిమెంట్లకు రెస్పెక్ట్ ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ పుట్టి కావేరిలో మునగడం ఖాయం

## ఇన్సూరెన్స్ లేకపోతే..

# పెట్రోల్, డీజిల్ బంద్..

**భువనేశ్వర్, ఆగస్టు 5:**బీమా లేని వాహనాలపై కఠిన చర్యలకు భారత అత్యున్నత న్యాయస్థానం సిద్ధమవుతోంది. మోటార్ థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయించే లక్ష్యంతో సుప్రీంకోర్టు పలు కీలక ప్రతిపాదనలు చేసింది. ఇందులో భాగంగా, వాహనానికి చెల్లుబాటు అయ్యే బీమా ఉందో లేదో ధృవీకరించిన తర్వాతే పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే విధానంపై పైలట్ ప్రాజెక్టును రూపొందించాలని భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ , కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖను ఆదేశించింది. ప్రతిపాదిత విధానం ప్రకారం, బీమా లేని వాహనాలకు అవసరమైన కవరేజీ పొందే వరకు ఇంధనం నిరాకరించే అవకాశాన్ని పరిశీలించనున్నారు. అయితే, ఇది ప్రస్తుతం కేవలం పైలట్ ప్రాజెక్టు మాత్రమేనని, దేశవ్యాప్తంగా వెంటనే అమల్లోకి రాదని స్పష్టం చేసింది.అంతే కాకుండా, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను వాహన్ డేటాబేస్, బీమా డేటాబేస్‌లతో అనుసంధానించాలని కూడా సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. దీంతో బీమా లేని వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించి, అవసరమైతే ఇ-చలాన్లు జారీ చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే అతివేగం, రెడ్ సిగ్నల్ ఉల్లంఘన, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు ఉపయోగిస్తున్న ూచీూ= వ్యవస్థను బీమా ధృవీకరణకు కూడా వినియోగించాలని సూచించింది.రోడ్డు తనిఖీల సమయంలో ట్రాఫిక్ పోలీసులకు మొబైల్ యాప్‌లు లేదా హ్యాండ్‌హెల్డ్ పరికరాలను అందించి, వాహన బీమా వివరాలను తక్షణమే పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో భౌతిక బీమా పత్రాలపై ఆధారపడకుండా అధికారులు ఆన్‌లైన్‌లోనే బీమా స్థితిని నిర్ధారించగలరు.కొత్తగా కొనుగోలు చేసే వాహనాలకు తప్పనిసరి థర్డ్-పార్టీ బీమా కాలపరిమితిని కూడా పెంచాలని సుప్రీంకోర్టు సూచించింది. కొత్త ప్రైవేట్ కార్లకు ప్రస్తుతం ఉన్న మూడు సంవత్సరాల బీమాను నాలుగు సంవత్సరాలకు, ద్విచక్ర వాహనాలకు ఐదు సంవత్సరాల బీమాను ఆరు సంవత్సరాలకు పొడిగించాలని ప్రతిపాదించింది. ప్రారంభ బీమా గడువు ముగిసిన తర్వాత బీమా పునరుద్ధరించకుండా రోడ్లపై తిరిగే వాహనాల సంఖ్యను తగ్గించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని కోర్టు పేర్కొంది. ఇప్పుడు ఈ ప్రతిపాదనలను ఎలా అమలు చేయాలనే అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలించనున్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య క్షుద్ర పూజల పంచాయితీ

**హైదరాబాద్, ఆగస్టు 5:**నేటి కాలంలో కూడా బ్లాక్ మ్యాజిక్ నమ్ముతారా.. ఏవో శక్తులు ఉన్నాయంటే విశ్వసించాలా.. నిజంగానే.. దయ్యాలు.. ఉన్నాయా.. ఉంటే వాటికి పూజలు చేసి వశం చేసుకోవచ్చా.. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రస్తుతం పరిణామాలు దయ్యాలు.. క్షుద్ర పూజల చుట్టూ తిరుగుతున్నాయి.. ప్రస్తుతం మనం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉన్నాం. అరచేతులలో ప్రపంచం మొత్తాన్ని సులువుగా చూడగలుగుతున్నాం. ఏం జరిగిందో వెంటనే తెలుసుకోగలుగుతున్నాం. ఏం జరుగుతుందో కూడా అంచనా వేయగలుగుతున్నాం. ఇటువంటి కాలంలో క్షుద్ర పూజలు చేయడం ఏంటి.. ఎదుటివారి కీడును కోరుకునేందుకు పూజలు చేయడమేంటి.. వీటి ద్వారా అవన్నీ జరుగుతాయా.. అసలు అవన్నీ సాధ్యమేనాఇటీవల భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు పుణ్యక్షేత్రాలను సందర్శించారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా.. ఇతర ప్రాంతాలలో ఉన్న ప్రఖ్యాతమైన క్షేత్రాలను ఆయన సందర్శించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ క్షేత్రాలను సందర్శించడం వెనక కారణం వేరే ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.. ముఖ్యంగా చిత్ర పూజలు చేయడానికి హరీష్ రావు వేరే



ప్రాంతాలలో ఉన్న క్షేత్రాలను సందర్శించారని.. అక్కడ క్షుద్ర పూజలు కూడా చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏకంగా విలేకరుల ముందుకు వచ్చి హరీష్ రావును తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక క్షుద్ర పూజలు చేశారని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి నాయకులకు క్షుద్ర పూజలు చేయడం అలవాటేనని ఆయన పేర్కొన్నారు. హరీష్ రావు ఎక్కడికి వెళ్లింది.. ఎవరిని కలిసింది.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి ఏ తరహాలో వ్యవహరించింది అంతా తెలుసని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.మరోవైపు హరీష్ రావు మీద చేస్తున్న ఆరోపణల పట్ల ఆయన వర్గం నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులకు మతిభ్రమించిందని.. ప్రజలకు ఎటువంటి మంచి పనులు చేయకపోగా.. డైవర్షన్ పాలిటిక్స్ కోసం ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని హరీష్ వర్గం నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు మీద హరీష్ రావు లీగల్ నోటీసులు ఇచ్చారు. తాను క్షుద్ర పూజలు చేశానని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని.. లేకపోతే పరువు నష్టం దావా ఎదుర్కోవాల్సి ఉంటుందని హరీష్ రావు ఆ నోటీసులలో పేర్కొన్నారు. ఇటీవల కుటుంబంతో కలిసి హరీష్ రావు వివిధ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. అయితే ఆ పుణ్యక్షేత్రాల సందర్శన వెనక క్షుద్ర పూజలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. హరీష్ రావు ఎన్ని రకాల పూజలు చేసినప్పటికీ గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనని.. మళ్లీ కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని హస్తం నేతలు స్పష్టం చేస్తున్నారు.

# మొక్కజొన్న ఆల్ టైమ్ రికార్డ్

**అదిలాబాద్, ఆగస్టు 5:**తెలంగాణలో రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్న విక్రయాల్లో మార్క్‌ఫెడ్ ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. ఈ-వేలం విధానం ద్వారా నిర్వహించిన టెండర్లలో చరిత్రలోనే తొలిసారిగా మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికింది. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వ్యాపారుల సిండికేట్‌ను అడ్డుకుంటూ ఈ-వేలం నిర్వహించగా.. టన్నుకు గరిష్ఠంగా రూ.26,500 ధర లభించింది. కొనుగోలు ధర కంటే టన్నుకు సగటున రూ.1,370 లాభం రావడంపై మంత్రి తుమ్మల తీవ్ర హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్నల విక్రయంలో మార్క్‌ఫెడ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. సంస్థ చరిత్రలోనే మొదటిసారిగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే అత్యధిక ధర లభించి రికార్డు స్థాయి లాభాలు నమోదయ్యాయి. ఈ-వేలం విధానం ద్వారా నిర్వహించిన పారదర్శక టెండర్ల వల్ల వ్యాపారుల సిండికేట్‌కు చెక్ పడటమే కాకుండా.. మార్క్‌ఫెడ్‌కు భారీగా ఆదాయం సమకూరింది.గతంలో ప్రతి ఏటా టెండర్ల సమయంలోవ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి మద్దతు ధర కంటే చాలా తక్కువ ధరకు కొటేషన్లు వేసేవారు. అధికారుల సహకారంతో తక్కువ ధరలకే విక్రయాలు జరగడం వల్ల మార్క్‌ఫెడ్ తీవ్ర నష్టాలను చవిచూసింది. ఇప్పటికే ఈ సంస్థ రూ. 1000 కోట్ల నష్టాల్లో ఉండటంతో పాటు, మరో రూ. 2 వేల కోట్ల అప్పుల భారంతో కూరుకుపోయింది. ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి టెండర్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు.మంత్రి ఆదేశాల మేరకు సిండికేట్లకు ఎలాంటి అవకాశం లేకుండా కేవలం ఈ-వేలం ద్వారానే టెండర్లు నిర్వహించాలని నిర్ణయించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.2,400 చొప్పున, టన్నుకు కనీసం రూ.24 వేల కంటే తక్కువ ధర వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించకూడదని కఠిన నిబంధన పెట్టారు. దీనికి అనుగుణంగా మార్క్‌ఫెడ్ యాసంగి సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన 14.60 లక్షల టన్నుల మొక్కజొన్నలో 10.98 లక్షల టన్నులకు గాను జులై 31, ఆగస్టు 1, ఆగస్టు 3 తేదీల్లో మూడు విడతలుగా విజయవంతంగా ఈ-వేలం నిర్వహించింది. అనంతరం సోమవారం అధికారులు ఆ టెండర్లను సమగ్రంగా పరిశీలించి ఖరారు చేశారు.ఈ మూడు విడతల వేలంలో మొక్కజొన్నకు ఊహించని విధంగా విశేష స్పందన లభించింది. టన్నుకు గరిష్ఠ ధర రూ. 26,500 పలకగా, ఇది



వేలం కనీస ధర కంటే రూ. 2,500 ఎక్కువ కావడం విశేషం. కనిష్ఠ ధర కూడా మద్దతు ధర కంటే ఎక్కువగా రూ.24,100 గా నమోదైంది. మొత్తంగా ఈ విక్రయాల్లో సగటున టన్నుకు రూ. 25,370 ధర లభించింది. దీంతో మార్క్‌ఫెడ్‌కు కొనుగోలు వెచ్చించిన సొమ్ముతో పోలిస్తే టన్నుకు సుమారు రూ. 1,370 లాభం సమకూరింది. సరైన నిర్ణయాలు, పారదర్శక విధానాల వల్ల సంస్థకు ఈ స్థాయిలో లాభాలు రావడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు.

## సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి, ముసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అఆజారుద్దీన్

**హైదరాబాద్:**బుధవారం నాడు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఆజారుద్దీన్ సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్, ముసారాంబాగ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా,కాలేరు వెంకటేష్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్ లో ఉండి 680 కోట్ల రూపాయలతో పూర్తి చేసుకున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి పనులు చంచల్ గూడా జైలు నుండి ఒవైసీ హాస్పిటల్ వరకు, చంపాపేట కి మరో లైన్ తో పూర్తి చేసుకుంది. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుంది. సంతోష్ నగర్, చంచల్ గూడ



జైలు, సైదాబాద్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో ఇతర ప్రాంతాలకు వెళ్లేలా ఈ బ్రిడ్జి ఉపయోగపడుతుందని అన్నారు.సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి తో పాటు మూసారాంబాగ్ బ్రిడ్జి తర్వలోనే ప్రారంభం చేసుకొని ప్రజలకు ఉపయోగంలోకి వస్తుంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ బ్రిడ్జి సౌకర్యం ఉంటుంది. దీనికి అప్రోచ్ రోడ్డు విస్తరణ చేయాలి పెండింగ్ లో ఉన్న ఈ బ్రిడ్జి లను ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నగరంలో పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. కేబీఆర్ పార్క్ వద్ద బ్రిడ్జి పనులు వేగంగా కొనసాగిస్తున్నాం. ట్రాఫిక్ ప్రజా సేవల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి...

- మొదటి పేజీ తరువాయి

రీసెర్చ్ సెంటర్ అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందన్నారు. ముంపులోనూ 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని కేంద్ర మంత్రి పాటిల్‌కు సీఎం వివరించారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా కావల్సినంత నీరు సరఫరా చేయలేమని, కాబట్టి 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను సీఎం కోరారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారానే నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరాతో విద్యుత్ వినియోగం భారం ఉండదని, ఈ నేపథ్యంలో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు. ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే పూర్తిగా వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు నీటి వసతి ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తొలుత తెలంగాణ, మహారాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. ఆ తర్వాత తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని జల్‌శక్తి మంత్రి ముఖ్యమంత్రికి తెలిపారు.సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ.శ్రీధర్ పాల్గొన్నారు.**పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, డిండిలకు పర్యావరణ అనుమతులు ఇవ్వండి** కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి విన్నవించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రితో పాలమూరు-రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు సత్వరమే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్లమెంట్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టుపై రూ.36,437 కోట్లు, డిండి ఎత్తిపోతలపై రూ.3,187 కోట్లు, సీతమ్మ సాగర్‌పై రూ.1,835 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుపై రూ.1,350 కోట్ల నిధులను వ్యయం చేసిందని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని, ఫలితంగా ప్రాజెక్టుల వ్యయం పెరుగుతోందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సుప్రీంకోర్టు తీర్పు సానుకూలత నేపథ్యంలో ప్రాజెక్టులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎం.అనిల్ యాదవ్, డాక్టర్ కడియం కావ్య, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా బలగాలు సంయమనంతో ఉండాలి..

- మొదటి పేజీ తరువాయి

హింస మరింత పెరుగుతుందని కూడా సీజేఐ ధర్మాసనం హెచ్చరించింది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్రమైన ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. అయితే, ఇటువంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలనే విషయంలో పోలీసులకే అనుభవం, అవగాహన ఉంటాయని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయి దాటకుండా చూడాలని కూడా సర్వోత్తన్న న్యాయస్థానం సూచించింది. పిటిషనర్ల కేసును ఈ నిరసనలకు సంబంధించిన ఇతర పిటిషన్‌లతో ట్యాగ్ చేసింది.

## ఫేక్ NOC లపై విచారణ జరుగుతోంది

- మొదటి పేజీ తరువాయి

తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**విద్యార్థులు ఆందోళన చెందొద్దు**

ఫేక్ చీూజల వ్యవహారంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అభిలాష అభినవ్ తెలిపారు. కాలేజీల అనుమతులకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ఏవైనా సందేహాలు ఉంటే వెబ్‌సైట్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చని సూచించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 3 వేలకుపైగా ఇంటర్మీడియట్ కాలేజీలు అనుమతులు పొందినట్లు ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ తెలిపారు.

## టీ కాంగ్రెస్ లో పట్టభద్రుల ఎన్నికల వేడి

- మొదటి పేజీ తరువాయి

రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ గా పార్టీ వాణిని బలంగా వినిపిస్తున్నారు. ఆయన టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. టీ శాట్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న శివసేనా రెడ్డి యువత, విద్యావంతులలో మంచి గుర్తింపు పొందారు. ఇక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ రెడ్డి యువజన విభాగానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ రేసులో ముందంజలో ఉన్నారు. వీళ్లతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు గౌరీ సతీష్ తో పాటు మన్నే జీవన్ రెడ్డి కూడా టికెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.కాంగ్రెస్‌కు పట్టున్న ప్రాంతంగా భావించే నల్గొండ -- ఖమ్మం -- వరంగల్ పట్టభద్రుల స్థానానికి డిమాండ్ ఊహించని స్థాయిలో ఉంది. పార్టీలోని కీలక సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు ఎక్కువమంది ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఇక్కడ టికెట్ దక్కించుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి పేరు ఈ స్థానం నుంచి ప్రముఖంగా వినిపిస్తోంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమ నేతగా పేరుపొందిన చనగాని దయాకర్ సైతం విద్యార్థి, నిరుద్యోగ వర్గాల మద్దతు తనకే ఉందంటూ పోటీలో నిలిచారు. స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఇందిర కూడా ఈ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు.కోర్ కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించిన అనంతరం, విజయావకాశాలు ఉన్న నేతలనే బరిలోకి దించాలని హైకమాండ్ సూచించింది. సామాజిక సమీకరణాలు, క్షేత్రస్థాయి సమీకరణాలు, ఉద్యమ నేపథ్యం, అలాగే పట్టభద్రులలో ఉన్న ప్రజాదరణ ఆధారంగా మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుల నిర్ణయంపైనే ప్రస్తుతం ఈ ఆశావహుల జాతకాలు ఆధారపడి ఉన్నాయి. ఎవరికి ఎమ్మెల్సీ టికెట్ వరిస్తుంది? అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుంది అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తున్న ప్రధాన అంశం!

## తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

- మొదటి పేజీ తరువాయి

కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింత విస్తృతంగా వినియోగించి అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

## పార్లమెంట్‌లో గందరగోళంపై కేంద్రం సమాలోచనలు..

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించే దిశగా యోచిస్తున్నట్టు సమాచారం. డీలిమిటేషన్ బిల్లుపై చర్చించేందుకు ఈ స్పెషల్ సెషన్స్ నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఈ నెల 16, 17, 18వ తేదీల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టే అవకాశముంది.

## మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదు

- మొదటి పేజీ తరువాయి

ప్రయోజనాలను దెబ్బతీసే కుట్రలను పటాపంచలు చేయాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? గుడ్డి గుర్రం పళ్లు తోముతున్నారా? లేక తెలంగాణ నీటి ప్రయోజనాలను గంపగుత్తగా ఏపీకి తాకట్టు పెట్టాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు.చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తుంటే... రేవంత్ రెడ్డి రక్తం ఎందుకు మరిగడం లేదు? తెలంగాణ సోయి లేదా? తెలంగాణ ఆత్మగౌరవం లేదా? గురుదక్షిణ కోసమేనా ఈ మౌనం?ప్రతిపక్షాలపై అడ్డగోలుగా మాట్లాడే రేవంత్ రెడ్డి... పక్క రాష్ట్రం తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? "గుడ్లు పీకుతా... పేగులు మెడలో వేసుకుంటా" అంటూ రాక్షస భాష మాట్లాడే రేవంత్ రెడ్డి... చంద్రబాబు విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదు? చంద్రబాబు అంటే అంత భయమా అని నిలదీసారు.తెలంగాణ జల ప్రయోజనాలను శాశ్వతంగా సమాధి చేసే విధంగా పక్క రాష్ట్రం కుట్రలు చేస్తోంది. ఈనెల 18న జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా చూస్తే ఏపీ ఎంత వితండవాదం చేస్తుందో స్పష్టంగా అర్థమవుతుంది. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ మొత్తం విషం చిమ్మింది. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదని పదేపదే చెబుతారు. కానీ జీఆర్ఎంబీ ముందు పెట్టిన ఎజెండా చూస్తే అసలు నిజం ఏంటో అర్థమవుతుంది. కాళేశ్వరం, చౌటుపల్లి హన్మంతరావు, చిన్న కాళేశ్వరం, చనాకా-కొరటా, మోదికుంట వాగు, కడెం గూడెం లిఫ్ట్, సీతారామ లిఫ్ట్ వంటి ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులను నిలిపివేయాలని, వాటిని పునఃసమీక్షించాలని ఏపీ కోరుతోంది. సమ్మక్క బ్యారేజీకి సంబంధించిన క్లియరెన్సులను కూడా నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తోంది.కొత్తగా అనుమతులు ఇవ్వాలని కాదు... కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ఈ ఏడు ప్రాజెక్టుల అనుమతులను రివ్యూ చేయాలని ఏపీ కోరుతోంది. ప్రతిపాదనను జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తున్నాయంటే... కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అనుమతుల వల్లే. ఇప్పుడు అదే సీతారామ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలని ఏపీ కోరుతోంది. తెలంగాణకు చెందిన ఏడు కీలక ప్రాజెక్టుల అనుమతులను నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తోంది? తెలంగాణ ఇంజినీర్లు ఏం చేస్తున్నారు? ఇప్పటికే అనుమతులు సాధించిన ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే అధికారం ఎవరు ఇచ్చారు? తెలంగాణ కోసం ఉద్యమం చేసి, పోరాడి కేసీఆర్ ప్రభుత్వం 383 టీఎంసీల గోదావరి జలాలకు అనుమతులు సాధించింది. ఇప్పుడు ఆ అనుమతులను రద్దు చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదని మండిపడ్డారు.

## తెలంగాణలో 60 లక్షల ఓట్లు కట్



**హైదరాబాద్:**ఇంతవరకు తెలంగాణలో ఆరవై లక్షల ఓట్లు కట్ అయ్యాయి. సర్ ప్రక్రియ పూర్తయ్యే అనంతరం 60 లక్షల ఓటర్ల సంఖ్య తగ్గవచ్చని అధికారుల అంచనా. దాదాపు 40 లక్షల మంది ఓటర్లు జాబితాలోని అడ్రస్లో అందుబాటులో లేరని అధికారులు గుర్తించారు. చనిపోయిన వారు, తెలంగాణలో ఓటున్న పక్క రాష్ట్రాల వారు, రెండు, మూడు ఓట్లున్న వారు మరో 20 లక్షల మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. దీంతో మొత్తం 60 లక్షల ఓట్లు తొలగించే అవకాశముంది.

### నీటి విషయంలో అన్యాయం జరిగితే

## తెలంగాణ ఊరుకోదు: హరీశ్ రావు



**హైదరాబాద్, ఆగస్టు 5: ఈనెల(ఆగస్టు)** 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు( సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని **GRMB** సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే **GRMB** అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం ఉందని విమర్శించారు. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ఊరుకోదని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు రద్దు చేయడమంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమే అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని మాజీ మంత్రి విమర్శించారు. గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదన్నారు. తెచ్చిన అనుమతులు కూడా ఇప్పుడు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతి ఇవ్వొద్దని ఏపీ చెబితే **GRMB**లో పెట్టారని మండిపడ్డారు. బనకచర్ల, మల్లన్నసాగర్ కడతారు కానీ.. సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దని హరీశ్ రావు ప్రశ్నించారు.

## హైడ్రా చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ..

**8 ప్రముఖ కాలేజీల అక్రమాల రట్టు!**

**నకిలీ ఎన్ఓసీ పత్రాలను తయారు చేసిన ముఠా గుట్టు రట్టు**

**ఇంటర్ బోర్డు అనుమతుల కోసం దొంగ సంతకాలతో నకిలీ ఎన్ఓసీలు**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు**




హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' పేరును వాడుకుని కొందరు అక్రమాలకు యత్నించిన తీరు తీవ్ర కలకలం రేపుతోంది. స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ 'ఫైర్ ఎన్ఓసీ' (బూజ) పత్రాలను తయారు చేసిన ఒక ముఠా గుట్టు రట్టయింది. ఏకంగా నగరంలోని 8 ప్రముఖ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తింపు పొందేందుకు యత్నించడం విద్యాశాఖతో పాటు పోలీసు వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. హైడ్రా కార్యాలయం నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే, కమిషనర్ పేరు మీద దొంగ సంతకాలతో ఫేక్ ఎన్ఓసీలు సృష్టించారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ (అనుమతులు) సాధించడం కోసం సదరు ప్రైవేటు కాలేజీలు ఈ నకిలీ పత్రాలను సమర్పించాయి. అయితే బోర్డు అధికారులు, హైడ్రా యంత్రాంగం డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు ఆ సర్టిఫికెట్లు నకిలీవని, వారి సంతకాలు ఫోర్జరీకి గురయ్యాయని తేలింది. ఈ దారుణ అక్రమంపై స్పందించిన హైడ్రా అడిషనల్ డైరెక్టర్లు.. మోసానికి పాల్పడిన 8 కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ లేక్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు.

**ఫోర్జరీకి పాల్పడిన జూనియర్ కాలేజీలు ఇవే:**

శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, చాంద్రాయణగుట్ట, రెసోనెన్స్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ నగర్, హైందవి జూనియర్ కాలేజ్, బర్కత్‌పుర,
ప్రియాం జూనియర్ కాలేజ్, మెహదీపట్నం
న్యూ ఎరా జూనియర్ కాలేజ్, చిక్కడపల్లి
మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, విద్యానగర్
షాహీన్ జూనియర్ కాలేజ్, శివరాంపల్లి
వశిష్ట జూనియర్ కాలేజ్, తెల్లాపూర్ .

## కేంద్రమంత్రి గడ్కారీని కలిసిన బీజేపీ ఎంపీలు



**న్యూ ఢిల్లీ :**కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెలంగాణ బీజేపీ ఎంపీల బృందంతో ఎంపి ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొంపల్లి ఫ్లై ఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో యాక్సిడెంట్స్ సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంది. కాబట్టి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డులు గుంతలు లేకుండా చూడాలని నితిన్ గడ్గరీ కి విజ్ఞప్తి చేశారు. పదిరోజుల్లో సర్వీసు రోడ్డు పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు ఆదేశాలు జారీ చేశారని ఈటల అన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు డీకే అరుణ, మాధవనేని రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్ ఉన్నారు.

# కాళేశ్వరమే అజెండా..!



**హైదరాబాద్, ఆగస్టు 5:**తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తతలకు వేదికగా మారింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మొదటి నుంచి బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె. చంద్రశేఖర్ రావు నేరుగా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని విసురుతున్న సవాళ్లు.. ఈసారి సభలో తీవ్ర దుమారం రేపేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రూ. లక్ష కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం , మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, నిధుల వినియోగంపై జరగనున్న చర్చే ఈ సమావేశాల్లో ప్రధానాంశంగా మారనుంది.కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయంగా, పరిపాలనాపరంగా తమకు ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుండగా, రైతుల నీటి అవసరాలను చూపుతూ ప్రభుత్వాన్ని కార్నర్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో మేడిగడ్డ నుంచి నీళ్లను ఎత్తిపోయాలి అని చేపట్టిన నిరసనలు, క్షేత్రస్థాయి ఉద్యమాలు రాజకీయాన్ని వేడెక్కించాయి. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి నుంచి వరద నీరు సహజంగానే తిరిగి మేడిగడ్డ వైపు ప్రవహించడం, బ్యారేజీ సాంకేతిక పరిమితులు బయటపడటంతో బీఆర్ఎస్ ఒక్కసారిగా తీవ్ర ఆత్మరక్షణలో పడింది.ఇరిగేషన్ నిపుణులు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలను ముందుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పడం బీఆర్ఎస్‌కు సవాలుగా మారింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన పరిస్థితుల్లో నీటిని నిల్వ చేయడం లేదా పంపింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని ప్రభుత్వం వాదిస్తుంటే.. బీఆర్ఎస్ మాత్రం కేవలం పొలాలకు నీళ్లు ఇవ్వకుండా నాటకాలు ఆడుతోందని ఆరోపించింది. అయితే, వరద నీటి సహజ ప్రవాహం , ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ పరిణామాలు క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వాదనకే బలాన్ని చేకూర్చడంతో, సోషల్ మీడియాలో సైతం బీఆర్ఎస్ రక్షణ ధోరణిలో పడాల్సి వచ్చింది.ఈ వర్షాకాల సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వ్యూహం అత్యంత స్పష్టంగా ఉంది. కేసీఆర్‌ను నేరుగా అసెంబ్లీకి రప్పించడం ద్వారా, ఆయన సమక్షంలోనే కాళేశ్వరం డిజైన్ లోపాలు, పీసీ ఘోష్ కమిషన్ విచారణ పురోగతి, మరియు రాష్ట్రంపై పడిన ఆర్థిక భారాన్ని ఎండగట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. గత సమావేశాలకు కేసీఆర్ దూరంగా ఉండటాన్ని రేవంత్ రెడ్డి రాజకీయంగా వాడుకుంటూ.. ప్రతిపక్ష నేతగా సభకు వచ్చి తమ హయాంలో జరిగిన నిర్మాణాలను సమర్థించుకోవాలని సవాల్ విసురుతున్నారు. మరోవైపు, బీఆర్ఎస్ వర్గాలు కూడా ఈ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. కాళేశ్వరం అంశంలో సాంకేతిక లోపాలను సరిదిద్దకుండా ప్రభుత్వం రాజకీయం చేస్తోందని, ఆరుగాలం కష్టపడే రైతులకు సాగునీరు అందించడంలో విఫలమైందని సభలో తిప్పికొట్టేందుకు కేటీఆర్, హరీష్ రావులు వ్యూహాలు రచిస్తున్నారు. అయితే, కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వస్తారా లేదా అనేది ఇంకా ఉత్కంఠగానే మారింది. ఒకవేళ కేసీఆర్ సభకు హాజరైతే రేవంత్–కేసీఆర్ మధ్య జరిగే ప్రత్యక్ష సభ సమరం తెలంగాణ రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టంగా మారనుంది.ఈ వర్షాకాల సమావేశాల్లో కాళేశ్వరంపై జరిగే చర్చ ప్రజాభిప్రాయాన్ని తీవ్రంగా ప్రభావితం చేయనుంది. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ రీ–డిజైన్ వైఫల్యం గా ప్రజల్లో శాశ్వతంగా ముద్ర వేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే.. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఎండిపోతోంది అని నిరూపించేందుకు బీఆర్ఎస్ పోరాడుతోంది. అదే సమయంలో నిరుద్యోగ సమస్యలు సహా రాష్ట్రంలో ఉన్న అన్ని అంశాలను హైలెట్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ అసెంబ్లీ సమావేశాలు కేవలం చట్టసభల చర్చలకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ గమనాన్ని నిర్దేశించే అత్యంత కీలక పోరాట వేదికగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

# రేవంత్ ధీమా వెనుక...?



**మహబూబ్ నగర్, ఆగస్టు 5:** తెలంగాణ రాజకీయ చరిత్రలో 2023 అసెంబ్లీ ఎన్నికలు ఒక మలుపు. అప్పటి వరకు పలువురు విశ్లేషకులు, రాజకీయ వర్గాలు కాంగ్రెస్ పార్టీని పూర్తిగా పక్కన పెట్టేసినట్లు చూశారు. అయితే ఆ అంచనాలన్నీ తలకిందులైపోయాయి. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో మూడు పర్యాయాలు అధికారం కొనసాగుతుందనే ధీమాతో ముందుకు సాగుతోంది.2018 నుంచి 2023 మధ్య కాలంలో జరిగిన ఉపఎన్నికల్లో బీజేపీ పెరుగుతున్న బలం స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ అక్కడక్కడా కనిపించకపోవడంతో, అసలు పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే జరుగుతుందని చాలామంది భావించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా బీజేపీని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని రాజకీయ వ్యూహాలు రచించారు. ఓట్లు చీలిపోతే మూడోసారి అధికారం సాధ్యమవుతుందని గులాబీ పార్టీ నాయకులు అంచనా వేశారు. అయితే జరిగింది వేరే. బీఆర్ఎస్‌పై ఉన్న అసంతృప్తి ఓట్లు అన్నీ ఒకే చోటకు కేంద్రీకృతమయ్యాయి. ఆ ఫలితం కాంగ్రెస్‌కు దక్కింది. ఇక్కడ రేవంత్‌రెడ్డి పాత్ర కీలకమైంది. కేసీఆర్‌కు నిజమైన ప్రత్యామ్నాయం తానేనని స్పష్టంగా చాటుకున్నారు. పార్టీలోని అనేక అగ్ర నేతలను సమన్వయం చేసుకుని, ఏకగ్రీవ నాయకత్వం ఏర్పాటు చేయడంలో విజయం సాధించారు. ఫలితంగా ప్రజల్లో విశ్వాసం పెరిగి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గడచిన 30 నెలలుగా ఆయన తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు.రేవంత్ రెడ్డి ప్రతి సభలోనూ, పార్టీ సమావేశాల్లోనూ కాంగ్రెస్ మరో మూడు పర్యాయాలు గెలుస్తుందని స్పష్టంగా చెబుతున్నారు. ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో కూడా 2034 వరకు తానే ఉంటానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇది కేవలం కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసం పెంచే ప్రయత్నం మాత్రమే కాదు. దీని వెనుక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహం కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో సాధారణంగా వర్గపోరులు పార్టీని బలహీనపరుస్తాయి. అయితే ఏక నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ అద్భుతాలు సృష్టించగలదని గత చరిత్ర చెబుతోంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఆ లోటును తీరుస్తున్నారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దీనివల్ల తెలంగాణలో కాంగ్రెస్ బలం మరింతగా పెరుగుతోంది.దేశవ్యాప్తంగా బీజేపీపై అసంతృప్తి మెల్లగా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది కాంగ్రెస్‌కు అనుకూల పరిస్థితిని సృష్టిస్తోంది. ఇండియా కూటమిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్, 2029లో కేంద్రంలో అధికారం సాధించగలమని నమ్మకంతో ఉంది. దక్షిణ భారతదేశంలోనే కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ, కర్ణాటక, కేరళల్లో అధికారంలో ఉండటం, తమిళనాడులో భాగస్వామ్యం ఇలాంటి అంశాలు ఆ పార్టీకి బలం చేకూరుస్తున్నాయి. యువతలో కూడా కేంద్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉందని, వారు జాతీయ స్థాయిలో బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ఎంచుకోవచ్చని రేవంత్ అంచనా వేస్తున్నారు. ఈ జాతీయ పరిణామాలు తెలంగాణలోని స్థానిక రాజకీయాలపై కూడా ప్రభావం చూపుతాయి. 2028 ఎన్నికల నాటికి ఈ పరిస్థితులు మరింత బలపడితే, కాంగ్రెస్‌కు మరోసారి విజయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయం.కాంగ్రెస్ బలం పెరుగుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. గతంలో బలమైన ప్రాంతీయ పార్టీగా నిలిచిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి తన స్థానాన్ని కాపాడుకోవాల్సిన సవాలు ఎదుర్కొంటోంది. కాంగ్రెస్‌లో ఏక నాయకత్వం కొనసాగితే, ప్రాంతీయ పార్టీలకు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పునరాగమనం కేవలం ఒక ఎన్నికల ఫలితం మాత్రమే కాదు. బలమైన నాయకత్వం, జాతీయ పరిస్థితులు, యువత ఆకాంక్షలు కలిసి ఒక కొత్త రాజకీయ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. రేవంత్ రెడ్డి చెబుతున్న మూడు టర్మ్‌ల లక్ష్యం నిజమవుతుందా లేదా అనేది కాలం నిర్ణయిస్తుంది. అయితే ప్రస్తుత పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగానే కనిపిస్తున్నాయి.

## ఆర్టీసీ కొత్తగా

# 3 నుంచి 5 బస్ డిపోలు



**హైదరాబాద్, ఆగస్టు 5:**గ్రేటర్ హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతుండటంతో ఆర్టీసీ కొత్తగా 3 నుంచి 5 బస్ డిపోల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. డిసెంబరు నాటికి ప్రస్తుతమున్న 26 డిపోల సంఖ్యను 31కి పెంచేందుకు ముషీరాబాద్‌లో హైదరాబాద్–3, నాగారం రోడ్డులో జవహర్‌నగర్ డిపోలతో పాటు మూతబడిన రాణిగంజ్–2 డిపోను పునఃప్రారంభించనున్నారు. స్థల కేటాయింపుపై రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను కోరారు. నగరంలో ప్రస్తుతం 493 ఈవీ బస్సులు నడుస్తుండగా.. అన్ని డిపోల్లో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం, మరోవైపు నగర శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తుండటంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్ డిపోలను అందుబాటులోకి తేనుంది. సంస్థ అవసరాలు, భవిష్యత్తు రవాణా ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని నగరంలో కొత్తగా 3 నుంచి 5 వరకు బస్ డిపోలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ముందస్తుగా ముషీరాబాద్‌లోని 5 ఎకరాల స్థలంలో హైదరాబాద్–3 డిపోను, నాగారం రోడ్డులోని 5 ఎకరాల విస్తీర్ణంలో జవహర్‌నగర్ డిపోను ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం వేగంగా చర్యలు తీసుకుంటోంది. వీటితో పాటు గతంలో రకరకాల కారణాలతో మూతబడిన రాణిగంజ్–2 డిపోను పునరుద్ధరించి, ఆధునిక వసతులతో రీ–మోడిఫికేషన్ చేసి త్వరలోనే పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 26 బస్ డిపోలు కొనసాగుతుండగా.. ఈ ఏడాది డిసెంబరు నాటికి వీటి సంఖ్యను 31కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో శివారు ప్రాంతాల్లో కొత్త డిపోల ఏర్పాటుకు తగిన స్థలాలు కేటాయించాలని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లను ఆర్టీసీ అధికారులు కోరారు. శివారు ప్రాంతాల్లో డిపోలు అందుబాటులోకి వస్తే నగర శివార్ల ప్రజలకు ప్రజారవాణా మరింత సులభతరం కానుంది.ప్రస్తుతం గ్రేటర్ ఆర్టీసీ ప్రతినిత్యం సుమారు 2800 బస్సులను నడుపుతుండగా.. వాటిలో 493 ఎలక్ట్రిక్ బస్సులు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం హయత్ నగర్–2 డిపో నుంచి 98, హెచ్‌సీయూ డిపో నుంచి 101, కూకట్‌పల్లి డిపో నుంచి 20, మియాపూర్–2 డిపో నుంచి 100, కంటోన్మెంట్ డిపో నుంచి 80, రాణిగంజ్ డిపో నుంచి 75 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌ను పూర్తిస్థాయి ఈవీ జోన్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 26 డిపోలలోనూ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉండేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.నగర శివారు ప్రాంతాల్లోని ప్రతి డిపోలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. జిల్లాల నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చే ఎలక్ట్రిక్ బస్సులు కూడా రాత్రి వేళల్లో సమీపంలోని ఈ డిపోలలో సులువుగా ఛార్జింగ్ చేసుకొని తెల్లవారుజామున మళ్లీ జిల్లాలకు తిరుగు ప్రయాణమయ్యే వెసులుబాటు కలుగుతుంది. ఈ చర్యల ద్వారా పర్యావరణహిత రవాణాతో పాటు నగరంలో బస్సు సర్వీసుల సమర్థత మరింత పెరుగుతుందని ఆర్టీసీ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మావోయిస్టులపై విరుచుకుపడ్డ పోలీసులు

**రాయ్ పూర్:**జాయింట్ ఆపరేషన్లతో ఝార్ఖండ్లో మావోయిస్ట్ వ్యతిరేక పోరాటంలో భద్రతా దళాలు సాధించిన విజయాలు ఫలించాయి. కోటి రూపాయలకు పైగా రివార్డు ఉన్న అగ్రనేత మిసిర్ బేస్రా అరెస్టుతో పాటు అనేక మంది కీలక కేడర్లు లొంగిపోవడం దళాలకు పెద్ద ఊరటనిచ్చింది. 2026 లో ఇప్పటివరకు 93 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసారు. 45 మంది లొంగిపోయారు. , 22 మంది ఎన్కౌంటర్లలో మృతి చెందారని పోలీసులు తెలిపారు. హింసను వీడే వారికి పునరావాస విధానం కింద అవకాశం కల్పిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

### జూరాలకు భారీగా పోటెత్తిన వరద

**33 గేట్లు ఎత్తివేత**

**మహబూబ్ నగర్:**కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు మహబూబ్ నగర్ జిల్లా జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది, దీంతో ప్రాజెక్టు కు 02 లక్షల 44 వేల క్యూసెక్కుల వరద నీళ్లు చేరుతుండడంతో అధికారులు ప్రాజెక్టు 33 క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు 02 లక్షల 49 వేల 387 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో: 02 లక్షల 44 వేల క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో: 02 లక్షల 49 వేల 387 క్యూసెక్కులు గా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516. మీటర్లు ప్రస్తుత నీటిమట్టం..317.370 మీటర్లు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు. ప్రస్తుత నీటి సామర్థ్యం 7.707 టీఎంసీలు. ఎగువ, దిగువ జలవిద్యుత్ కేంద్రలలో 11 యూనిట్ల లో434 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

### కెమికల్ లీక్ అయి ముగ్గురు కార్మికులు మృతి

**బెంగళూరు:**కర్ణాటకలోని కడేచూరు పారిశ్రామికవాడలో ఘోర ప్రమాదం జరిగింది. సీఐఎల్ ల్యాబొరేటరీ ఫ్యాక్టరీలో కెమికల్ లీక్ అయింది. ఘటనలో ముగ్గురు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. తెలంగాణకు చెందిన గణేశ్తో పాటు మధ్యప్రదేశ్కు చెందిన విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ మృతి చెందారు. తెలంగాణకు చెందిన శివకుమార్, ఏపీకి చెందిన హేమంత్కు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. రాయచూర్ రిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు చికిత్స అందిస్తున్నారు.

# పోలీస్ ఎస్ఐ & కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 5 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ నందు సాయి కృప, జోగులాంబ న్యూరో హాస్పిటల్ సమీపంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నందు స్టడీ సర్కిల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పోలీస్ ఎస్ఐ అండ్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేబండ్ల కృష్ణమోహన్ రెడ్డి , ఎమ్మెల్యే సతీమణి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ్ల జ్యోతి హాజరయ్యారు...ముందుగా చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ పూజా కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే దంపతులకు వార్డ్ కౌన్సిలర్ దంపతులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. బీకే ఏం ఆర్. స్టడీ సర్కిల్ కోచింగ్ సెంటర్ కు స్థలాన్ని కేటాయించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులకు ఎమ్మెల్యే దంపతులు ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే సతీమణి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మాట్లాడుతూ గద్వాలలో ఎమ్మెల్యే 2015 సంవత్సరంలో స్టడీ సర్కిల్ కోచింగ్ ప్రారంభించి ఈ ప్రాంతంలోని నిరుపేద పేద విద్యార్థులకు ఉచితంగా శిక్షణను అందజేయడం జరుగుతుంది. ఎంతో అనుభవాలు కలిగిన లక్షణాలచే శిక్షణను అందించడం జరుగుతుంది ఎంతోమంది విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలను సాధించడం జరిగింది.అదేవిధంగా మీరు కూడా ఒక నిర్ణీతమైన లక్ష్యాన్ని నెరవేర్చుకొని క్రమశిక్షణతో సంకల్పంతో శ్రద్ధగా లెక్చరర్లు చెప్పే శిక్షణను విని పోటీ పరీక్షలలో మీ ఒక్క నైపుణ్యాన్ని చక్కగా చూపించినట్లయితే అప్పుడు మీరు తీసుకున్న మీరు తీసుకున్న కోచింగ్ కు విలువ పెరుగుతుందని అని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి గద్వాల ప్రాంతానికి మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నానని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూగతంలో ఉమ్మడి రాష్ట్ర లో గద్వాల నియోజకవర్గం అక్షరాస్యతలో వెనుకబడినది ఆసియా ఖండంలోనే గట్టు మండలంలో అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతంగా పిలవబడేది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలోని అక్షరాస్యతలో వెనుకబడినదిని మామిడిని తొలగించడం జరిగింది. గత ఆరు సంవత్సరాల నుండి అక్షరాస్యతలో ముందుకు వెళ్లడం జరుగుతుంది ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవడం జరుగుతుంది గట్టు మండలంలో విద్యార్థులు ఉపాధ్యాయ రంగంలో పోలీస్ రంగంలో, వైద్యరంగంలో శిక్షణ పొంది ఉద్యోగ ఉద్యోగాలను సాధించడం జరిగినది.గద్వాల ప్రాంతంలోని విద్యార్థుల కోచింగ్ సెంటర్ల కోసం హైదరాబాదు కర్నూలు వంటి పట్టణాలకు వెళ్లి శిక్షణ పొంది పొందేవారు. కానీ పేద నిరుపేద విద్యార్థులు మాత్రమే చదువులను మధ్యలోనే ఆపేవారు వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల పేద విద్యార్థులు చదువుకోడానికి ఎంతో ఇబ్బంది అవుతుంది కాబట్టి పేద విద్యార్థుల కూడా చదువుకోవాలి అని ముఖ్య ఉద్దేశంతో స్టడీ సర్కిల్ అపార అనుభవం కల లెక్చరర్ల చే ఉచితంగా డీఎస్సీ, బ్యాంకింగ్, గ్రూప్స్ పోలీస్ సంబంధించిన పోటీ పరీక్షలకు శిక్షణను అందించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులు శిక్షణ పొంది దాదాపుగా గద్వాల ప్రాంతంలోని 500 మంది పైగా విద్యార్థులు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలను సాధించడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా గద్వాల ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా గద్వాలలోనే నర్సింగ్ కాలేజీ మెడికల్ కాలేజీ, పీజీ కాలేజీ, బాలికల గర్ల్స్ కాలేజీ తీసుకురావడం జరిగింది అదేవిధంగా భవిష్యత్తులో ఇంజనీరింగ్ కాలేజీ, ఎంబీఏ బీబీఏ వంటి కాలేజీలను కూడా గద్వాల ప్రాంతంలో తీసుకువచ్చి ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకునే విధంగా నా వంతు సహాయసహకారాలు కృషి చేస్తానని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ప్రతి ఒక్కరు చదువుకోవాలని గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వం కూడా సీఎం రేవంత్ రెడ్డి కూడా గద్వాల ప్రాంతంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది త్వరలో వాటి నిర్మాణం పూర్తిగా కావడం జరుగుతుంది ఈ ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా కార్పొరేట్ విద్యను అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.తల్లిదండ్రులు తమ విద్యార్థులను చదివించాలని సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**విద్యానగర్ కాలనీ సర్పంచ్ , ఉప సర్పంచ్**

**చించుపల్లి ఆగస్టు 5( స్కై న్యూస్):** మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. చించుపల్లి సెక్టర్ సూపర్వైజర్ సీత మంగమ్మ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ టీచర్స్ సమక్షంలో తల్లిపాల విశిష్టతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు



. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యానగర్ కాలనీ సర్పంచ్ భుక్య శాంతి శ్రీ , ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురలి పాల్గొని పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే తాగించాలని , తల్లిపాలలో ఉండే కోలో స్ట్రమ్ బిడ్డకు రోగ నిరోధక శక్తిని ఇస్తుందని , పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలని , పిల్లలకు పాలు ఇవ్వటం వల్ల తల్లులకు రొమ్ము క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని వారంటూ ఆరు నెలల అనంతరం పోషకాహారం అందించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ వార్డ్ మెంబర్స్ వాడపల్లి జకరయ్య , మాలోత్ శంకర్ , నాగమణి , రమాదేవి పూర్ణ ,, నాగమణి , రజిత , తో పాటు, డాక్టర్ పద్మ కుమార్, గ్రామపంచాయితీ ఈవో వెంకటేశ్వర్లు , పంచాయితీ గుమస్తా రామకృష్ణ , బిల్ కలెక్టర్లు , శానిటేషన్ సూపర్వైజర్ , ఆశ వర్కర్లు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

# గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లికి బయలుదేరిన మహిళా సమైక్య సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి మనాలి ఠాకూర్

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆగస్టు 05(స్కై న్యూస్)**రామగుండం నియోజకవర్గంలోని తిలక్ నగర్ కు చెందిన మహిళా సమైక్య సభ్యులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారి ఆధ్వర్యంలో గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడానికి





బయలుదేరారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్‌పర్సన్ శ్రీమతి మనాలి ఠాకూర్ గారు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయం ప్రకారం కొబ్బరికాయ కొట్టి వారిని సాగనంపారు. అలాగే మైసమ్మ తల్లి ఆశీస్సులతో యాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని క్షేమంగా వెళ్లి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫీజుల బకాయి- బీజేపీ లడాయి...

**విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది.. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు..**

**జోగులాంబ గద్వాల, ఆగస్టు 5 (స్కై న్యూస్):**బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ గెలుపు మేరకు ఫీజుల బకాయి- బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) జోగులాంబ గద్వాల జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది..ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు.. ఫీజులు



చెల్లించకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో అవమానాలు ఎదుర్కొంటున్నారని, వారి చదువులు, భవిష్యత్తు ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు ..విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు."ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" అనే నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం బీజేవైఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్ శాలన్న,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు దేవేశ్వర రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు అక్బర్ పాషా,నరసింహ శెట్టి,బిజెవైఎం నాయకులు పాండు,గాంజ సాయి,సతీష్ మోహన్ రెడ్డి, పవన్, తదితరులు ఉన్నారు..

# ఉపాధి హామీ సిబ్బంది సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం

**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట:** రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అచ్చంపేట నియోజకవర్గ ఎఫ్ఏ + టాఏ + (ఉపాధి హామీ) సిబ్బంది, జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.




సిబ్బంది విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, వెంటనే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గానికి చెందిన ఉపాధి హామీ సిబ్బంది వచ్చి తమ సమస్యలను తెలియజేశారని మంత్రికి వివరిస్తూ, నిర్వహించనున్న చర్చలు ఫలప్రదంగా ముగిసి సిబ్బందికి తగిన గుర్తింపు, న్యాయం జరగాలని కోరారు. అంతేకాకుండా, ఈరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహా సహ ఇతర మంత్రులతో కూడా ఈ విషయంపై చర్చిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తడంతో పాటు, పాలమూరు ప్రాంతీయ సమావేశంలోనూ చర్చించి, నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# తల్లిపాలు బిడ్డకు బలం



**తెల్కపల్లి 05 ఆగస్ట్ (స్కై న్యూస్):**తల్లిపాలు బిడ్డలకు అత్యంత పరిపూర్ణమైన ఆహారం అని, అందులోని పోషకాలు బిడ్డలను ఇన్ఫెక్షన్లు, డయేరియా, న్యూమోనియా, అలర్జీలు, ఊబకాయం, డయాబెటిస్ వంటి వాటి నుండి రక్షణ కల్పిస్తాయని హెల్త్ సూపర్ వైజర్ యశోద, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మలు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తెల్కపల్లి అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల ఆవశ్యకతను వివరించి, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంట నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే అందించాలని, రెండేళ్లు అంతకుమించి పాలను ఇవ్వడం బిడ్డ భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. జీవితకాలం మంచి ఆరోగ్యం కోసం తల్లి పాలు పునాది అని తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది కవిత, సందీప్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపరెంట్



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 4 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని జిల్లా జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సూపరెంట్ లింగా చారి గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# PKOC-II డిప్‌సైడ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం BMS పోరాట ఫలితం

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆగస్టు 05(స్కై న్యూస్)**సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున బీఎంఎస్ జాతీయ నాయకులు కే. లక్ష్మారెడ్డి కి, కేంద్ర బొగ్గు ఉ గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు కొత్తగూడెం, ఆగస్టు 4 మణుగూరు PKOC-I డిప్‌సైడ్‌ల్ బ్లాక్ సింగరేణికి దక్కిన సందర్భంగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ABKM--BMS) ఆధ్వర్యంలో రామగుండం-శ్రీ ఏరియా ఉపాధ్యక్షులు కర్రావులమహేష్ అధ్యక్షతన గోదావరిఖని చౌరస్తాలో బాణాసంచాల కాల్చి ఆనందోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి కుమారస్వామి కార్యదర్శి,యాదగిరి సత్యులువీరన్న్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆర్థికాభివృద్ధి దిశగా ఇది మరో చారిత్రాత్మక ముందడుగు అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మణుగూరు,ఖాజాల--× డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం పట్ల సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, యాజమాన్యం మరియు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్, తెలంగాణలోని తాడిచర్ల-××కోల్ బ్లాక్ సింగరేణికి దక్కిన అనంతరం, ఇప్పుడు PKOC-I1 డిప్‌సైడ కోల్ బ్లాక్ కూడా సింగరేణికి లభించడం సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమైన పరిణామమని పేర్కొన్నారు.ఈ బ్లాక్ సింగరేణికి దక్కేలా నిరంతరం కృషి చేసి, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సమర్థవంతంగా ప్రయత్నాలు చేసిన బీఎంఎస్ జాతీయ నాయకులు కే. లక్ష్మారెడ్డి కి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం జెన్‌కోనుపోటీగా దింపిన నేపథ్యంలో సింగరేణి ప్రయోజనాలను పరిరక్షించేలాప్రత్యేక చొరవ తీసుకొని కీలక పాత్ర పోషించిన కేంద్ర బొగ్గు ఉ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ABKM--BMS)** తరఫున అనేక సందర్భాల్లో కేంద్ర మంత్రికి వినతిపత్రాలు అందజేసి, ప్లాంక్ డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలని విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించిన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఆగస్టు 3, 2026న వేలం



ప్రక్రియ విజయవంతంగా పూర్తికా PKOC-I1 డిప్‌సైడ్బ్లాక్ సింగరేణికి దక్కింది. ఈ బ్లాక్‌లు సుమారు 180 మిలియన్ టన్నుల నాణ్యమైన (+-8 గ్రేడ్) బొగ్గు నిల్వలు ఉన్నాయని, సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 25 సంవత్సరాల పాటు గని కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని రూ.43,000 కోట్లకు పైగా ఆదాయం సమకూరడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు.తెలంగాణ ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు, సింగరేణి భవిష్యత్ అభివృద్ధికి, సంస్థ ఆర్థిక బలోపేతానికి, కార్మికుల ఉద్యోగ భద్రతకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో వరుసగా మూడు కీలక కోల్ బ్లాక్‌లుసింగరేణికి దక్కడం చారిత్రాత్మక విజయమని, ఇది తెలంగాణ పారిశ్రామికాభివృద్ధి, విద్యుత్ రంగం, ఉద్యోగ కల్పనకుఎంతో మేలు చేస్తుందని తెలిపారు.వివరాలు సింగరేణి కార్మికులు, అధికారులు, యాజమాన్యం మరియు తెలంగాణ ప్రజలకు మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యతిపత సారంగపాణి ఆర్యా ప్రసాద్ ఆకుల హరీష్ మదాసీరవీందర్ సాయివేణిసతీష్ గట్టు శ్రీనివాస్ యాదగిరి నరేష్ వంశీ సంగోసాంబయ్ బొజ్జపల్లి నాగరాజు తమ్ము గట్టయ్య పుష్పలనాగేంద్ర ప్రసాద్ నాగు అనిల్ సాగర్ లక్ష్మీరాజంకాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల తో నాయకత్వ లక్షణాలు పెంపు...

**మునిసిపల్ చైర్మన్ తీగెల సునేంద్ర కుమార్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 5( స్కైన్యూస్)** క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని మునిసిపల్ చైర్మన్ తీగెల సునేంద్ర కుమార్ అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం లో రన్నింగ్ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 18 శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు. ఆత్మవిశ్వాసం క్రమశిక్షణతో పాటు ఎన్నో మంచి లక్షణాలు క్రీడల ద్వారా పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు నిరంతర సాధన ద్వారా తల్లిదండ్రులకు కోచ్ లకు మరియు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు....

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట ఆగస్టు 5: (స్వైన్యూస్)** జిల్లా కేంద్రంలోని ఈవీఎం లు భద్రపరిచిన గోదాం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్దేశించిన మార్గ దర్శకాలకు అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించ బడుతోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. బుధవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా గోదాం వద్ద అమ లులో ఉన్న భద్రతా చర్య లు, సీసీ కెమెరాల నిఘా వ్యవస్థ, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం గోదాము ను నిర్దిష్ట వ్యవధిలో తనిఖీ చేసి, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి క్రమం తప్పకుం డా సమర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమి షనర్ శంకర్, డీటీ రామ కృష్ణ, సీ సెక్షన్ అధికారి జయసుధ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక విద్యార్థి అబ్దుల్ కలాం కావాలి

**కందుకూరి బాలరాజు**



**నారాయణపేట ఆగస్టు 5: (స్వైన్యూస్)** ప్రతి ఒక విద్యార్థి అబ్దుల్ కలాం కావాలని సరస్వతి శిశుమందిర్ విద్యా పీఠం పాలమూరు విభాగ సహా కార్యదర్శి కందుకూరి బాలరాజు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శిశు మందిరం లో రెండు రోజుల పాటు నిర్వహించిన గణిత విజ్ఞాన మేళా బుధవారం ముగిసిం ది. విజ్ఞానమేలలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి శిశు వర్గ 82, బాలవర్గ 102, కిశోర వర్గ123 గురు విద్యార్థులు, ఆచార్యులు 30 గురు, ప్రబంధకులు 38 గురు మొత్తం 375 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేల లోవిజ్ఞాన శాస్త్రం నుండి 5 విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, క్విజ్, పత్ర సమర్పణ, 15 ప్రయోగా లు, వేద గణితం నుండి క్విజ్, గణిత నమోనాల ప్రదర్శన, గణిత పత్ర సమర్పణ, ప్రయోగాత్మక స్పర్ధ, సంస్కృతి బోధ పరియోజన నుండి క్విజ్, కథా కథనం, పత్ర సమ ర్పణ, మట్టితో విగ్రహాల, జంతువుల తయారీ, జానపద నృత్యం అంశా లలో శిశు వర్గ, బాలవర్గ, కిశోరవర్గ, వారికి విడివిడిగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ను 60 మంది ప్రభుత్వఉపాధ్యాయులు, ప్రబంధ కార్మిక సభ్యులు ప్రయోగా లను పోటీలను నిశితంగా పరిశీలించి, నిష్ప క్షపాత ముగా జడ్జిమెంట్ చేయడం జరిగిందనీ తెలియజేశారు. ఈ సంద ర్భంగా ముఖ్య వక్త సర స్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ్ సహా కార్యదర్శి కుందూరి బాల రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక అబ్దుల్ కలాం లాగా కావాలని మన దేశంలో శాస్త్ర పరిజ్ఞానానికి సాంకేతిక ఎక్కువ ప్రాధాన్య త ఇస్తుందని కావున మీరు దృడ సంకల్పంతో ముందు కు సాగాలని ప్రతి పిల్లవా డు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మన ఋషుల, విజ్ఞాన శాస్త్రవేత్తల పరం పరం మీరు కొనసాగిం చాలని నన్ను జాతీయవా దాన్ని, మన దేశ సంస్కృ తిని, మన ఋషుల, సైంటి స్టులకు గౌప్పతనాన్ని ఈనా టి విద్యార్థులకు అందించా లని మన కేంద్ర ప్రభుత్వం ముందు వెళ్తుందన్నారు. ఓటమి అనేది గెలుపుకు తొలిమెట్టు అని ఈరోజు మనకు బహుమతి రాలే దని నిరుత్సాహ పడకుండా సంకల్పంతో ముందుకు సాగుతూ ఏదో ఒక రోజు మీరు సాధిస్తారన్నారు. ఈ విజ్ఞానమేలలో గెలుపొంది న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియ జేస్తూ, మరిన్ని మెలకువలు పాటిస్తూ ప్రాంత స్థాయిలో బహుమతులు సాధించాల ని అన్నారు. ఈ కార్యక్రమం లో సరస్వతి విద్యాపీఠం నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తకాపు రతంగాపాండు రెడ్డి, జిల్లా అధ్యక్షులుగోపాల్ బాయ్ బాలరాజు, మున్సిపల్ చైర్మన్ శ్వేత సత్యనారాయణ, వైస్ చైర్మన్ మంజుల, పాఠశాల ఉపాధ్యక్షులు గుడిపల్లి రాఘవేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దూస సీతారాములు, ప్రబంధకా రిణి సభ్యులు, పాఠశా ల కార్యదర్శి బాలమురళి, శిశు మందిరాల సరస్వతీ విద్యాపీఠం పాలమూ రు క్షేత్రీక ప్రముఖ్ కృష్ణ మోహన్, జిల్లా కోశాధికారి సత్యనారాయ ణ గారు, కొల్లంపల్లి రామ్ రెడ్డి, ప్రధానాచార్యులు దత్తు వౌదరి, వివిధ శిశు మంది రాల పాఠశాలల ప్రధానా చార్యులు, ఆచార్య, మాతాజీలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కెమికల్ లీకేజ్ ప్రమాదం పై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి**

**నారాయణపేట ఆగస్టు 5: (స్వైన్యూస్):** సరిహద్దు కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కడేచూర్ – బడియాల్ పారిశ్రామిక ప్రాంతంలోని సి ఐ ఎల్



ల్యాబొరేటరీస్ ప్రైవేట్ కంపెనీలో జరిగిన కెమికల్ లీకేజీ ప్రమాదం పై ఎంపీ డీకే అరుణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో తెలంగాణకు చెందిన గణేష్, మధ్యప్రదేశ్ కు చెందిన విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ లు మరణిం చడం బాధాకరమని మృతుల కుటుంబాలకు ఎంపీ డీకే అరుణ సానుభూ తి తెలిపారు. ప్రమాదంలో మరణించిన మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధి లోని నారాయణపేట జిల్లా కృష్ణా మండలం అలంపల్లి గ్రామ వాసి కట్ట గణేష్, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరు విక్రమ్ సింగ్, సంజయ్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని, ఆంధ్రప్రదేశ్ కి చెందిన మరో ఇద్దరు యువ కులకు మెరుగైన వైద్యం అందించాలని కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో మహ బూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఫోన్లో మాట్లాడారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు, గాయప డిన వారికి కంపెనీ యాజ మాన్యం అండగా నిలబడి నష్టపరిహారం అందించాల ని, కార్మిక భీమాతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# ఆగ్రోస్ రైతు సేవా కేంద్రము ప్రారంభించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 5 (స్వై న్యూస్):** గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలో గోనుపాడు గ్రామంలో నందు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రము ఫర్టిలైజర్ ఉ పెస్టిసైడ్స్ ను ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే కి షాప్ యజమాని దౌలు ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షుడు మజీద్, నాయకులు కురుమన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహనే ప్రధాన ఆయుధం

**జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక , ఎస్పీ వినీత్**








**నారాయణపేట ఆగస్టు 5: (స్వైన్యూస్)** సైబర్ నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవ డం కంటే, అవి జరగకుండా ముందుగానే ప్రజల్లో విస్తృ త అవగాహన కల్పించ డమే అత్యంత ప్రభావం తమైన మార్గమని జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. "సురక్ష కా తిరంగా -- సైబర్ జాగ్రత్ దివస్" సందర్భంగా జిల్లా పోలీసు శాఖ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అభి నందన్ గార్డెన్స్ లో నిర్వ హించిన భారీ సైబర్ అవ గాహన సదస్సులో జిల్లా కలెక్టర్, ఎస్పీ లు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు వివిధ రకాలుగా సైబర్ నేరాల బారిన పడిన బాధితులు స్వయంగా మాట్లాడి సైబర్ నేరాల వల లో ఎలా చిక్కుకున్నారో స్వయంగా వారి మాటల్లో వివరించి ఓటీపీలు ఎవరికి చెప్పొద్దని, అనవసర లింక్స్ ఓపెన్ చేయరాదని, తక్కువ సమయంలో ఎక్కు వ డబ్బులు సంపాదించ వచ్చు అనే ఆశకు గురికా వద్దని అలాంటి చిన్న చిన్న తప్పులు చేయొద్దని ఎవరి కైనా డబ్బులు పంపించే ముందు ఒకసారి ఆలోచిం చి పంపాలని స్వయంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొ న్నారు. ప్రతి గ్రామసభ చాయతీ సమావేశంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అజెండా చేర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించా రు. అలాగే మహిళా సంఘాలు, వీఓలు, స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో కూడా సైబర్ భద్రత అంశా న్ని తప్పనిసరిగా చర్చించా లని కోరారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తమ కుటుం బ సభ్యులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలియజేసి సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించాలనిసూచించారు. విధి నిర్వహణలో తాను చూసిన అనేక సైబర్ మోసాల ఘటనలను ప్రస్తా విస్తూ, "డిజిటల్ అరెస్ట్" పేరుతో ఓ రిటైర్డ్ ఉపాధ్యా యుడి నుంచి రూ.75 లక్షలు కాజేసిన ఘటనను ఉదాహరణగా వివరించా రు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసుల సమన్వయంతో ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టినా, నిందితులు డబ్బులను దేశవ్యాప్తంగా వందలాది బ్యాంకు ఖాతా లకు బదిలీ చేయడంతో మొత్తం సొమ్మును తిరిగి రాబట్టడం క్లిష్టంగా మారిం దన్నారు. సైబర్ నేరాల వెనుక అత్యంత పటిష్ట మైన నెట్‌వర్క్‌లు పనిచేస్తు న్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసా నికి గురైన వారు భయం, సిగ్గు లేదా అపోహలతో ఫిర్యాదు చేయకుండా ఉండరాదని, వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేసి పోలీసులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. సమయానికి ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు పెరుగు తాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా, మొబైల్ యాప్‌లు, నకిలీ ప్రకటన లు, ఫ్రీ గిఫ్ట్‌లు, లక్కీ డ్రాలు, తక్షణ నగదు ఆఫర్ల పేరుతో వచ్చే సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, "ఎవరూ ఉచి తంగా డబ్బు ఇవ్వరు" అనే విషయాన్ని గుర్తుంచుకో వాలని హెచ్చరించారు. ఈ అవగాహనను ప్రతి కుటుంబం, ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ సైబర్ నేరాలు కేవలం ఆర్థిక నష్టానికే పరిమితం కావని, కొన్నిసార్లు బాధితుల జీవి తాలను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతున్నా యని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను భయం, ఆశ అనే రెండు ప్రధాన ఆయుధాలతో మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో నకిలీ లింకులు పంపడం, వ్యక్తి గత ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయ డం, డిజిటల్ అరెస్ట్ ద్వారా డబ్బులు డిమాండ్ చేయ డం వంటి పద్ధతులతో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని వివరించారు. తాను కొత్త గూడెంలో విధులు నిర్వ హించిన సమయంలో ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ఓ గిరిజన యువతి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని, ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపి సొమ్ము డిమాండ్ చేసిన ఘటనను గుర్తుచేశారు. సకాలంలో పోలీసుల జోక్యంతో ఆమె ను రక్షించగలిగామని, అయితే ఇటువంటి ఘట నలు యువత మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆంధో ళన వ్యక్తం చేశారు. మాదాపూర్‌లో విధుల నిర్వహించిన సమయంలో ఓ ప్రముఖ సినీ నటుడి పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓటీపీ పొందడం ద్వారా కోట్ల రూపాయలు కాజేసిన ఘటనను ప్రస్తా విస్తూ, ఎంత చదువుకున్న వారైనా ఒక్క క్షణం నిర్లక్ష్యం చేస్తే సైబర్ నేరాలకు బలి య్యే అవకాశం ఉందని హెచ్చరించారు. నారాయణపేట జిల్లాలో రైతు బీమా, ప్రైవేట్ బీమా సొమ్ము అందుకున్న ఓ కుటుంబం బ్యాంకు ఖాతా నుంచి లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు కాజేసిన ఘటన ను గుర్తుచేస్తూ, కుటుంబ భవిష్యత్తుకు ఆధారమైన సొమ్మును కోల్పోవడం ఎంతటి విషాదమో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా సాధారణ నేరాల కంటే సైబర్ నేరాల ద్వారా జరు గుతున్న ఆర్థిక నష్టం అనేక రెట్లు ఎక్కువగా ఉందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. యువతలో పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ వ్యస నాన్ని మోసగాళ్లు దుర్విని యోగం చేస్తున్నారని, గతంలో ప్రాణాంతకంగా మారిన "బ్లూ వేల్" వంటి గేమ్‌లను ఉదాహరణగా ప్రస్తావిస్తూ తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగా న్ని పర్యవేక్షించాలని సూచించారు. ఈ రోజుల్లో దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి రావడం కాదు మన మొబైల్ ఫోన్ ద్వారా నే మన జీవితాల్లోకి ప్రవే శిస్తున్నారు. ప్రతి సందేశం, ప్రతి లింక్, ప్రతి కాల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని ఎస్పీ పేర్కొన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయ కుండా 1930 హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా సమీ ప పోలీస్ స్టేషన్‌ను సంప్ర దించాలని సూచించారు. బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతూ అవ సరమైన సహాయాన్ని అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. గ్రామస్థాయిలో పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు మన ఊరు – మన పోలీస్ కార్య క్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో పోలీసు సమాచార గోడలు, ఫిర్యా దు పెట్టెలు ఏర్పాటు చేస్తు న్నట్లు వెల్లడించారు. కేసుల పురోగతి, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని గ్రామస్థాయి లోనే ప్రజలకు అందుబాటు లో ఉంచుతున్నట్లు తెలి పారు. సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులు గ్రామ పరిపాలనలో భాగంగా సైబర్ భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచి చారు. అనంతరం సురక్ష కా తిరంగ్, సైబర్ అవగాహన వాల్ పోస్టర్లను ఆవిష్క రించి తదుపరి సైబర్ నేరాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, డీఎంహెచ్ఓ జయచంద్రమోహన్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, భగవంత్‌రెడ్డి, సైదులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. సుమారు 5 వేల మంది ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# బిడ్డకు తల్లి పాలే సంపూర్ణ ఆరోగ్యం... రక్షణ కవచం

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**





**నారాయణపేట ఆగస్టు 5: (స్వైన్యూస్)** తల్లిపాలు అనేవి కేవలం ఆహారం మాత్రమే కాదని, సంపూర్ణ ఆరోగ్యం బిడ్డకు ప్రకృతి ప్రసాదించిన తొలి రక్షణ కవచమని జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన మొదటి గంటలో వచ్చే లేత పసుపు రంగు పాలను ముర్రుపాలు (కొలస్ట్రం) అని పిలుస్తారని, చాలా మంది దీనిని సాధారణ పాలుగా భావించినప్పటికీ, వాస్తవానికి అది బిడ్డకు అందించే తొలి టీకా వంటి దని తెలిపారు. శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి, అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుం చి రక్షించే గుణాలు ఈ పాలలో ఉంటాయని చెప్పారు. అందువల్ల ప్రతి బిడ్డకు పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచిం చారు. ఇదివరకు కాలంలో తల్లిపాల విషయంలో అనేక అపోహలు వ్యాపిస్తు న్నాయని ఆమె పేర్కొన్నా రు. ముఖ్యంగా సిజేరియన్ ప్రసవం అనంతరం పాల బాటిళ్లు కొనుగోలు చేయా లని లేదా బిడ్డకు తేనె, ఇత ర పదార్థాలు ఇవ్వాలని కొందరు సూచిస్తున్నారని, ఇవన్నీ శాస్త్రీయంగా సరై నవి కావని ఆమె స్పష్టం చేశారు. పిల్లలను కనడం, తల్లిపాలు ఇవ్వడం అనేవి ప్రకృతి సిద్ధమైన ప్రక్రియల ని, సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా వైద్యుల సూచ నలను మాత్రమే పాటించా లని కోరారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటి ఆరు నెల ల పాటు తల్లిపాలు మాత్ర మే ఇవ్వాలని, నీరు, తేనె, పాలపొడి లేదా ఇతర ఆహా ర పదార్థాలు అవసరం లేద న్నారు. కొన్ని సందర్భాల్లో తల్లికి తెలంటే పాలు రాక పోయినా భయపడాల్సిన అవసరం లేదని, మంచి పోషకాహారం తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే తల్లిపాలు సహజంగానే వస్తాయని తెలిపారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపుతారని, అయితే బిడ్డ పుట్టిన తర్వాత తల్లి ఆరో గ్యం చాలాసార్లు నిర్లక్ష్యానికి గురవుతుందని అన్నారు. ఈ పరిస్థితి మారాల్సిన అవసరం ఉందని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా పెరుగుతుందని పేర్కొన్నారు. పాలిచ్చే తల్లు లు కూడా పోషకాహారం తీసుకోవడంతో పాటు వైద్యుల సూచన మేరకు ఐరన్, కాల్షియం మాత్రల ను కొనసాగించాలని సూచించారు. పిల్లలు పుట్టి న తర్వాత కొన్ని ఆహార పదార్థాలు తినకూడదనే అపోహలు ఇప్పటికీ ఉన్నా యని, అయితే శాస్త్రీయం గా అలాంటి నిషేధాలు లేవని కలెక్టర్ స్పష్టం చేశా రు. ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పాలు, గుడ్లు, నాన్‌వెజ్ వంటి సమతుల ఆహారాన్ని వైద్యులు నిషేధించనంత వరకు తీసుకోవచ్చని తెలి పారు. మన ఇంట్లో పండిం చే జామపండ్లు, ఆకుకూర లు, కూరగాయలు, పప్పులే ఉత్తమ పోషకాహారమని, ఖరీదైన విదేశీ పండ్ల కోసం వెతకాల్సిన అవసరం లేద ని చెప్పారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లి పాలతో పాటు మెత్తగా చేసి న అన్నం, పప్పు, కూరగా యలు వంటి ఘన ఆహారా న్ని ప్రారంభించాలని, అదే సమయంలో తల్లిపాలను కూడా కొనసాగించాలని సూచించారు. ఆశా కార్యక ర్తలు, అంగన్‌వాడీ సిబ్బం ది, ఏఎన్ఎంలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థ కు మొదటి దూతలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గర్భిణికి సరైన అవగాహన కల్పించి, సురక్షిత ప్రసవా నికి మార్గనిర్దేశం చేయడం తో పాటు తల్లిపాల ప్రాము ఖ్యతను ప్రతి కుటుంబానికి వివరించాలనిసూచించారు. ఇటీవలి కాలంలో తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతు న్న గర్భిణులు కూడా కనిపి స్తున్నారని, అలాంటి వారి ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నత వైద్య కేంద్రా లకు రిఫర్ చేయాలని అధి కారులను ఆదేశించారు. సమయానికి చికిత్స అంది స్తే తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణా లను కాపాడవచ్చని తెలిపా రు. ప్రపంచ తల్లిపాల వారో త్సవం అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాద ని, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలనే సంకల్పానికి ప్రతీక అని పేర్కొన్నారు. "మొదటి గంటలో తల్లిపా లు... మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే... ఆరోగ్యవంతమైన తల్లి... ఆరోగ్యవంతమైన బిడ్డ... ఆరోగ్యవంతమైన సమా జం..." అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాల ని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యూ ఓ) రాజేందర్ గౌడ్, డిప్యూ టీ డీఎంహెచ్ఓ సిద్ధప్ప, డీసీపీఓ కరిష్మా, సీడీపీవో వెంకటేశ్వరమ్మ, కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, ఎంఎల్ హెచ్‌పీలు, ఆశా కార్యక ర్తలు, అంగన్‌వాడీ సిబ్బం ది, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### చనుబాలిచ్చే తల్లులకు మెరుగైన సేవలు అందించేందుకు

# లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్

**తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్**








**భద్రాచలం ఆగష్టు 5( స్కై న్యూస్ )::** తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల, రోగనిరోధక శక్తి సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ పాల్గొన్నారు. అలాగే డా. రవిబాబు డి సి హెచ్ ఎస్,డా. రాజశేఖర్ రెడ్డి సూపరింటెండెంట్, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఇతర ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్ ద్వారా ప్రసవించిన తల్లులకు తల్లిపాలు ఇవ్వడంలో ఎదురయ్యే సమస్యలపై అవసరమైన సలహాలు, సూచనలు సహాయాన్ని అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. శిశువు పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే ఇవ్వడం వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఎంసిహెచ్ రామవరం లో తల్లిపాల వారోత్సవాలు రామవరంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో డా. తుకారామ్ రాథోడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ఆయన మాట్లాడి తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు కలిగే ప్రయోజనాలు, తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు లభించే రోగనిరోధక శక్తి, శిశువు ఎదుగుదల అభివృద్ధిలో తల్లిపాల పాత్ర వంటి అంశాలను వివరించారు.శిశువు పుట్టిన మొదటి గంటలోపు తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అదనపు ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై ఆరోగ్య సిబ్బంది తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.తల్లిపాలు ఇవ్వడంలో తల్లులకు కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది అవసరమైన సహకారం ప్రోత్సాహం అందించాలని ఆయన తెలిపారు. తల్లిపాలపై సరైన అవగాహన కల్పించడం ద్వారా శిశు ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ సూపరింటెండెంట్ డా. రాధామోహన్ , డివైసి ఆర్ ఎం ఓ డా. సీతారామ్ , ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, గైనకాలజీ విభాగం హెచ్ ఓ డి, పీడియాట్రిక్స్ విభాగం హెచ్ ఓ డి, డా. టి. ప్రతాప్, పి ఓ- సి హెచ్ ఐ , డా. వినోద్, ఎస్ ఎన్ సి యూ , టి. మోహన్, డీపీఎంవో, నాగభూషణం, , వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. తుకారామ్ రాథోడ్ జిల్లా పరిధిలోని ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా టీ హబ్ నమూనాల సేకరణ, నిర్వహణ, పరీక్షలు, రవాణా, నమోదు నివేదికల సమర్పణ తదితర అంశాలను సమీక్షించారు.వివిధ వ్యాధులకు సంబంధించిన నమూనాలను సరైన విధానంలో సేకరించి, భద్రపరిచి, నిర్దేశిత సమయానికి పరీక్షలు నిర్వహించి, ఫలితాలను సంబంధిత అధికారులకు సకాలంలో తెలియజేయాలని ల్యాబ్ టెక్నీషియన్లకు సూచించారు. వ్యాధి నిర్ధారణలో ల్యాబొరేటరీ సేవల ప్రాముఖ్యతను వివరిస్తూ, నమూనాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధులపై నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానిత కేసులకు సంబంధించిన నమూనాలను సకాలంలో పరీక్షించి, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సంబంధిత కార్యక్రమ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డా. తుకారామ్ రాథోడ్ గారు , డీ ఎండ హెచ్ ఓ, డా. ఎం. శ్రీధర్, భద్రాచలం, గొంది వెంకటేశ్వర్లు ఏ ఎం ఓ ,జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు సంబంధిత ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సఖి హాబ్తో మహిళలకు సేవలు

**డిఈవో విజయలక్ష్మి**



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 5(స్కై న్యూస్):** మహిళలకు సఖి హాబ్ సఖీ హబ్ ద్వారా సమీకృత సేవలు అందించడం జరుగుతుందని జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం గద్వాల డీఈఓ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, ఆర్థిక స్వావలంబన, సామాజిక సాధికారత ఒకే వేదికపై తీసుకోవాలని లక్ష్యం తో సఖి హాబ్ సేవలను విస్తరించడం జరిగిందని తెలిపారు.మహిళలకు ఉచిత ఆరోగ్య సేవల తో సమగ్ర ఆరోగ్య భరోసా,ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి ఆర్థికం గా అభివృద్ధి చెందడానికి నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజకుమార్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్ రెడ్డి అందించిన కళా సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట ఆగస్టు 5:( స్కైన్యూస్)** గాయకుడు రాజేందర్ రెడ్డి బాలకేంద్రంలో తబలా వాయిద్యా కారులుగా ఉంటూ తనవంతు గా ఎందరో చిన్నారుల్లో దాగి ఉన్న కళలను వెలికి తీసి తనవంతు గా చేసిన కృషి చిరస్మరణీయమని సీనియ ర్ శివ మాల దారణ గురు స్వామి బండి గోపాల్ రెడ్డి ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు బుధవారం రాజేందర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి బాలు అభిమానసంఘం బాలకేంద్ర సిబ్బంది ఆధ్వ ర్యంలో పూల మాలలు వేసి నివాళ్ళర్పించి అయన సేవాలు కొనియాడారు ఈ కార్యక్రమంలో సంగనర్సిం హులు వసంత్ కుమార్ ప్రభాకర్ రెడ్డి అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

**'సురక్షా తిరంగా'లో భాగంగా విద్యార్థులకు సైబర్ భద్రతపై అవగాహన :ఎస్సై శ్రీనివాస్ గౌడ్**



**పాపన్నపేట, ఆగస్టు 5 (వార్తతరంగాలు):**సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. 'సురక్షా తిరంగా' కార్యక్రమంలో భాగంగా పాపన్నపేటలోని కళాశాలలో బుధవారం నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై విలువైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా కొత్త రూపాల్లోపెరుగుతున్నాయని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, సోషల్ మీడియా లింకులను నమ్మవద్దని సూచించారు. ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, పాస్‌వర్డు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని స్పష్టం చేశారు.ఫేక్ ఉద్యోగాల ప్రకటనలు, ఆన్‌లైన్ పెట్టుబడులు, డిజిటల్ అరెస్ట్, కేవైసీ అప్‌డేట్, లాటరీ, రివార్డు పేర్లతో జరుగుతున్న మోసాలపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నందున ప్రతి సందేశాన్ని, ప్రతి లింకును జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే స్పందించాలని విద్యార్థులకు సూచించారు.సైబర్ నేరానికి గురైన వెంటనేఆలస్యంచేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టాన్ని నివారించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు.విద్యార్థులు సాంకేతికతను సద్వినియోగంచేసుకుంటూనేడిజిటల్భద్రతానియమాలను పాటించాలని, కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు , అధ్యాపకులు శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్ , విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబల్ నాయక్**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్):** రాష్ట్రంలోని ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రిజర్వేషన్లు, ఫీజు రాయితీలు సమర్థంగా అమలు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి "నంగారా భేరి" రాష్ట్ర అధ్యక్షుడు మూడవాత్ రాంబల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అమలులో పారదర్శకత తీసుకురావడంతో పాటు నిబంధనలు పాటించని ప్రైవేట్ విశ్వవిద్యాలయాలపై కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థి, సామాజిక సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి క్షేమం..

**సీఐడీ విచారణకే తీసుకెళ్లినట్లు వెల్లడి**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని కంసాన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఫరూక్‌నగర్ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు బసిరెడ్డి నరేందర్ రెడ్డి కనిపించకపోవడంతో కిడ్నాప్ జరిగిందన్న ప్రచారం కలకలం రేపింది. అయితే అనంతరం నరేందర్ రెడ్డి మీడియాతో ఫోన్‌లో మాట్లాడి తాను క్షేమంగా ఉన్నానని తెలిపారు. ఓ కేసు విచారణ నిమిత్తం సీఐడీ పోలీసులు తనను అదుపులోకి తీసుకున్నారని, విచారణ అనంతరం తాను సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించారు. తన గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## అంబేద్కర్ విగ్రహంపై రాజకీయాలు చేయొద్దు

**పెంటనోళ్ల నరసింహ మాదిగ**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పేరుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలను ఎంఆర్పీఎస్ నేత పెంటనోళ్ల నరసింహ మాదిగ ఖండించారు. చౌరస్తా సెంటర్‌లో ముందుగా నూతన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రవ్యాప్త ప్రజాస్వామ్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## వెల్‌జర్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం వెల్‌జర్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించి, రెండేళ్ల వరకు తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు ఉత్తమ పోషకాహారం, రోగనిరోధక శక్తిని అందిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సింగరేణి ఉమెన్స్ డిగ్రీ విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్







**కొత్తగూడెం ఆగస్టు 5( స్కై న్యూస్ ):**తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం ఎక్కువ జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, స్టాక్ బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, లోన్ యాప్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, ఏపీకే ఫైళ్ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల వినియోగం వంటి సైబర్ మోసాల గురించి ఎస్పీ ఉదాహరణలతో విద్యార్థినులకు వివరించారు. తక్కువ సమయంలో అధిక లాభాలు, ఉద్యోగ అవకాశాలు, సినిమా అవకాశాలు, తక్కువ వడ్డీ రుణాలు వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని సూచించారు.అదేవిధంగా సైబర్ భద్రతపై అవగాహన కల్పిస్తూ, డిజిటల్ లావాదేవీల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, ఓటిపిలు, కేవైసీ అప్‌డేట్, లోన్‌లు లేదా రివార్డుల పేరుతో వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని తెలిపారు.సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, సకాలంలో ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సైబర్ సెల్ సిఐ జితేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, సైబర్ సెల్ పోలీసు అధికారులు, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గాంధీనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలు....






**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 5 (స్కై న్యూస్):** షాద్‌నగర్ పట్టణంలోని గాంధీనగర్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ గాంధీనగర్ బ్రాంచ్‌లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుంచి దండు పోచమ్మ దేవాలయం వరకు విద్యార్థులు బోనాలతో శోభాయాత్ర నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ డైరెక్టర్ ఎం.ఏ. సత్తార్, జోనల్ మేనేజర్ వహీద్, అకౌంట్స్ మేనేజర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ ఉపాధ్యాయుల బృందం తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్తాతరంగాలు
గురువారం 06 ఆగస్టు 2026

# క్రిస్టియన్ కాలనీ సర్వే నం.185లో రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలి..

**కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్ ఆర్డీవో సరితాకు వినతిపత్రం**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్)** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ 16వ వార్డు క్రిస్టియన్ కాలనీలోని సర్వే నం.185 పట్టా భూమేనని, ప్రభుత్వ భూముల నిషేధిత జాబితా (సెక్షన్ 22ఏ) నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వాలని కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్ ఆర్డీవో సరితాకు వినతిపత్రం సమర్పించారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్లాట్ల కొనుగోలు--అమ్మకాలు, గృహ, విద్యా రుణాల మంజూరులో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

# బీరప్ప దేవాలయ స్థల వివాదానికి న్యాయం చేస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ ప్రాంతంలోని సీఎస్కే విల్లాస్ వెంచర్‌లో ఉన్న బీరప్ప స్వామి దేవాలయ స్థల వివాదాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. స్థానికులతో మాట్లాడిన ఆయన, వెంచర్ యజమానులతో చర్చించి అందరికీ



ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక కౌన్సిలర్ నడికూడ శ్రావణి కూడా నిరాధార ప్రచారాలకు దూరంగా ఉండి వాస్తవాల ఆధారంగా సమస్యను పరిష్కరించాలని కోరారు.

# మల్లాపూర్‌లో పత్తి, కాకర పంటలను పరిశీలించిన పీజేటీయూ శాస్త్రవేత్తలు



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్ ):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పి జె టి ఏ యు) శాస్త్రవేత్తలు పత్తి, కాకర పంటలను పరిశీలించి రైతులకు సమగ్ర పురుగు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పత్తిలో పెను బంక, పచ్చదోమ, కాకరలో తెల్లదోమ నివారణకు శాస్త్రీయ సూచనలు చేశారు. సమతుల్య ఎరువుల వినియోగం, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామ సర్పంచ్, సుమారు 15 మంది రైతులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో ఐమాక్స్ లైట్ల ప్రారంభం



**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 5 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్ ఎస్సీ వాడలో మాజీ ఎంపీపీ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వెలుగులు నింపడమే లక్ష్యమని, మండలంలోని మరిన్ని గ్రామాల్లో కూడా సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

# వేగవంతం పెంచాలి

**ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర ఆగస్టు 5 (స్కై న్యూస్);** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన దేవరకద్ర మండల సర్వసభ్య సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఆర్‌అండ్‌బీ, ఉద్యానవన, ఇరిగేషన్, ఫారెస్ట్, వెటర్నరీ తదితర శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని ఎమ్మెల్యే గారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యానికి తావు లేకుండా జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచులతో సమన్వయం పెంచి గ్రామస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, రెవెన్యూ శాఖ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో అడ్మిషన్లు పెరిగాయని పేర్కొంటూ విద్యా రంగంపై ప్రత్యేక శ్రద్ధకొనసాగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులపై సర్పంచులకు అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది





అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, రాబోయే సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు త్వరలో ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు, విద్యుత్ పోల్స్ పంపిణీ కార్యక్రమాలను త్వరలో మండలాల వారీగా చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలనిసూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, పశువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా అందించాలని చెప్పారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోడ్లు, భవనాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించి రైతులకు అవగాహన కల్పించాలని హార్టికల్చర్ శాఖ అధికారులకు సూచించారు. విద్య, వైద్యం, ఇరిగేషన్ వంటి కీలక రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొంటూ, అధికారులు తమ శాఖలకు సంబంధించి, వాట్సప్ గ్రూపులు క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు సర్పంచులకు సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాల్సిన బాధ్యత అధికారులు మరియు సర్పంచులపై ఉందని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా సర్పంచులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తురుక కాశ కమ్యూనిటీకి చెందిన లబ్ధిదారులకు జనరేటర్లు మరియు పనిముట్ల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఆగస్టు 05(స్కై న్యూస్):** లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల డీసీపీ శ్రీ ఎ.భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న సాధారణ పరిపాలనా విధులు,వివిధ రికార్డులు, నమోదవుతున్న కేసులు,వాటి దర్యాప్తు పురోగతి,నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను ఆయన సమీక్షించారు. లక్షెట్టిపేట మీదుగా జాతీయ రహదారి వెళ్లే నేపథ్యంలో తరచుగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో నమోదయ్యే సివిల్ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను చట్టబద్ధంగా,





నిబంధనల మేరకు పరిష్కరించాలని తెలిపారు. భూ హక్కులకు సంబంధించిన వివాదాల్లో రెవెన్యూ శాఖ అధికారుల అభిప్రాయాన్ని తప్పనిసరిగా తీసుకున్న అనంతరమే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో అత్యంత సున్నితంగా స్పందించాలని, బాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ రిసెప్షన్‌లో ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించిన అనంతరం లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ అధికారులు సంతృప్తికరంగా విధులు నిర్వహిస్తున్నారని డీసీపీ శ్రీ ఎ.భాస్కర్ అభినందించారు.

## విద్యార్థులకు శాస్త్రీయ ఆధునిక నైపుణ్యాలు అందించే

# విద్యా విధానం కావాలి

**PDSU రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతుల్లో ప్రముఖ సామాజిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్**

**హైద్రాబాద్ ఆగస్ట్ 5 ;** విద్యార్థులకు లౌకిక ప్రజాతంత్ర శాస్త్రీయ ఆధునిక నైపుణ్యాలు పెంపొందించే విద్యా విధానం రూపొందించకుండా మత చాందస భావాలు, సాంఘిక దురాచారాలు, అసమానతలు కొనసాగే నూతన జాతీయ విద్య విధానాన్ని అమలుపరుస్తున్నారని అందువలన నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులంతా పోరాడాలని ప్రముఖ సామాజిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ గారు అన్నారు. హైదరాబాద్ కొత్తపేటలోని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భవనంలో ూణూఖ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు రాష్ట్ర అధ్యక్షుడు కె.పవన్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల్లో ప్రస్తుత రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులు నూతన జాతీయ విద్యా విధానం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యపై జాతీయ స్థూల ఆదాయంలో కనీసం రెండు శాతం కూడా విద్యపై ఖర్చుపెట్టడం లేదని లక్షలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ విద్యాసంస్థల నుండి డ్రాపౌట్లుగా మిగిలిపోతున్నారని మొత్తం విద్యను అభ్యసించే విద్యార్థుల్లో 35 నుండి 40% వరకు పాఠ్యాంశాలను అర్థం చేసుకునే స్థితిలో విద్యార్థులు లేరని అన్నారు ప్రభుత్వ విద్యాసంస్థలను ధ్వంసం చేసి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను కళాశాలలను యూనివర్సిటీలను నెల కోల్పోయిందికే నూతన జాతీయ విద్యా విధానం మద్దతునిస్తోందనీ,పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్స్ వంటి సంక్షేమ పథకాలను నూతన జాతీయ విద్యా విధానం వ్యతిరేకిస్తున్నదని వీటిని మెరిట్ ప్రాతిపదికన విద్యార్థులకు ఇవ్వాలనే డిమాండ్స్ ను సమర్థిస్తున్నదనీ అన్నారు. పురాణాలను మత చాందస భావాలను పెంచే విషయాలపై అధ్యయనాలు జరిగే విద్యా విధానం









ప్రమాదకరమైనదనీ దాని స్థానంలో ప్రజాస్వామిక విలువలు కలిగిన విద్య కావాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చినప్పటి నుండి ఈ పదేళ్ల కాలంలో దేశంలో 150 ప్రశ్న పత్రాలు లీకయ్యాయని ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇది విద్యా వ్యవస్థలో ఉన్నటువంటి తీవ్రమైన సంక్షోభాన్ని స్పష్టం చేస్తున్నదని తెలిపారు. దేశంలో ఉన్నటువంటి లక్షలాది మంది యువత తాము చదువుకున్నటువంటి చదువుకు తగ్గట్టు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక మళ్ళీ వ్యవసాయ రంగం పై ఆధారపడే స్థితి నెలకొని ఉందని అన్నారు. అందుకనే ఆదానే వంటి పెట్టుబడిదారుల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా ప్రజలను మభ్యపెడుతూ తప్పుడు హామీలు ఇస్తున్నారని విమర్శించారు. ఈ దేశంలో ఉన్నటువంటి ఆర్థిక రాజకీయ, సామాజిక సమస్యలకు విద్య మాత్రమే పరిష్కారం చూపుతుంది. అందుకే దేశీయ ప్రయోజనాలే ప్రాతిపదిక కలిగిన విద్యా విధానం కావాల్సిందేనని అన్నారు. అదేవిధంగా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.... భారతదేశంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా వర్ణ వ్యవస్థ ఉన్న పురాణాల కాలం నుండే క్రింది వర్గాల విద్యార్థులు విద్యకు దూరంగా ఉన్నారని విద్యలో ఏ దేశం అయితే ఎక్కువ అభివృద్ధి సాధిస్తుందో ఆ దేశం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో యూనివర్సిటీల్లో బోధనా సిబ్బందిని నియమించకుండా , నిధులు కేటాయించకుండా విద్యలో అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని పాలకులను ప్రశ్నించారు. విద్యావ్యవస్థలో అసమానతల కారణంగా సంపన్న వర్గాల విద్యార్థులకే మంచి విద్య అందుతున్నదని పేద విద్యార్థులకు అందడం లేదని అన్నారు. ఈ అసమానతలు తొలగిపోవాలంటే కామన్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో మతం , కులం పేరుతో చేసే రాజకీయాలను విద్యార్థులు వ్యతిరేకించాలని సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ూణూఖ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇ.విజయ్ ఖన్నా, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సరళ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎల్ గణేష్, ూణూఖ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంపి వంశీ కుమార్, రాష్ట్ర నాయకులు ప్రవీణ్, యువజన, అనిల్, సైదులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో డిప్లమెటిక్ పాలిటిక్స్...

**విజయవాడ, ఆగస్టు 5 :** రాజకీయాల్లో నాయకులకు వ్యక్తిగత అహం, సిద్ధాంత భేషజాలు ఉండటం సాధారణం. అయితే, ప్రజాస్వామ్యంలో అధికారం దక్కినప్పుడు వ్యక్తిగత ఆత్మగౌరవం కంటే తన్ను నమ్మి ఓటేసిన కోట్ల మంది ప్రజల ప్రయోజనాలు, రాష్ట్ర పునరుద్ధరణే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలనా శైలి ద్వారా స్పష్టం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఆయన పదే పదే ప్రశంసించడం, వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో మోదీ నాయకత్వాన్ని బలపరచడంపై రాజకీయ ప్రత్యర్థులు, నెటిజన్లలో కొంత మంది విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ.. ఆ విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. పైకి కనిపించే ఈ ప్రశంసలు వెనుక అత్యంత పటిష్టమైన కోఆపరేటివ్ ఫెడరలిజం వ్యూహం దాగి ఉందని అనుకోవచ్చు. 2024లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ ఆర్థికంగా, పరిపాలనాపరంగా తీవ్ర సంక్షోభంలో మునిగిపోయింది. రాష్ట్ర బడ్జెట్ లోటు, అప్పుల భారం, నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణం, అటకెక్కిన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాలంటే కేంద్ర ప్రభుత్వ పూర్తి స్థాయి మద్దతు, ప్రత్యక్ష ఆర్థిక నిధుల కేటాయింపు అత్యంత ఆవశ్యకం. ఈ క్రమంలో కేంద్రంతో సఖ్యతగా ఉంటూనే రాష్ట్రానికి రావాల్సిన ప్రతి రూపాయిని రాబట్టుకోవడం చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహాత్మక రాజకీయ లౌక్యం.ఈ లౌక్యానికి తగ్గ ఫలితాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయంతో పాటు కేంద్రం




ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు, గ్రాంట్లు విడుదల చేయడం, పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వంటి కీలక పురోగతులు కేంద్ర–రాష్ట్రాల మధ్య ఉన్న సానుకూల సంబంధాల వల్లే సాధ్యమయ్యాయి. ప్రధాని మోదీకి, కేంద్ర కేబినెట్‌కు పదే పదే కృతజ్ఞతలు చెప్పడం ద్వారా చంద్రబాబు కేంద్ర నిధుల ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా మార్గం సుగమం చేసుకుంటున్నారు.మరోవైపు, ప్రతిపక్షాల విమర్శల నరేటివ్‌ను గమనిస్తే.. గతంలో 2018లో ధర్మపోరాటం పేరుతో మోదీపై చంద్రబాబు చేసిన ఘాటు విమర్శల వీడియోలను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ రాజకీయ ఆత్మవంచన గా అభివర్ణించే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, 2019 నుండి 2024 వరకు కేంద్రంతో విభేదించి రాష్ట్రం సాధించిందేమీ లేదని, తీవ్రంగా నష్టపోయిందని గ్రహించిన చంద్రబాబు.. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్న రాజకీయ పరిపక్వతను ప్రదర్శిస్తున్నారు. కేంద్రంతో ఘర్షణ వైఖరి కంటే చర్చలు–లబ్ధి విధానమే ఏపీకి మేలనే స్పష్టమైన అంచనాతో ఆయన వ్యవహరిస్తున్నారు. ఢిల్లీ పెద్దలతో ఈ సఖ్యత కేవలం నిధులకే పరిమితం కాకుండా.. విశాఖ–రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, రైల్వే జోన్ పనులు వేగవంతం కావడం, ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయ విద్యాసంస్థలకు కేంద్ర గ్రాంట్లు పెరగడం, కొత్త పారిశ్రామిక కారిడార్ల కేటాయింపుల్లో ఏపీ ప్రాధాన్యత పెరగడం వంటి దీర్ఘకాలిక లాభాలను తెచ్చిపెడుతోంది. జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న తరుణంలో.. ఆ రాజకీయ ప్రభావాన్ని వ్యక్తిగత ఇమేజ్ కంటే రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి ఇంధనంగా వాడుకోవడమే చంద్రబాబు బ్రాండ్ డిప్లొమసీగా అనుకోవచ్చు. విమర్శలను స్వీకరిస్తూనే, వాటిని అధిగమించి అమరావతి సమగ్ర నిర్మాణం, పోలవరం పూర్తి, పరిశ్రమల తరలింపు ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రాథమిక లక్ష్యమని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. విమర్శకులు సెటైర్లు వేసినా, సోషల్ మీడియాలో మీమ్స్ వచ్చినా.. రాష్ట్రానికి చేకూరే నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులే రేపటి రోజున తమ సమర్థతకు నిదర్శనంగా నిలుస్తాయని ఆయన విశ్వసిస్తున్నారు. వ్యక్తిగత రాజకీయ అహాన్ని పక్కనపెట్టి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా చంద్రబాబు నాయుడు నడుపుతున్న ఈ డిప్లొమాటిక్ పాలిటిక్స్ ఏపీ రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయంగా భావిస్తున్నారు.

## దక్షిణ కోస్తా అభివృద్ధికి కొత్త అక్షమా?

**గుంటూరు, ఆగస్టు 5:**దక్షిణ కోస్తా అభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు నీటి వనరులు, వ్యవసాయం, పోర్టులు, పారిశ్రామిక అవకాశాల గురించి ఎంత చెప్పినా, గత దశాబ్దంలో ఈ ప్రాంత భవిష్యత్తుపై అత్యధిక చర్చకు దారితీసిన అంశం మాత్రం అమరావతి . అయితే అమరావతి గురించి జరిగిన చర్చల్లో చాలా వరకు రాజకీయ వాదోపవాదాలే ప్రధానంగా నిలిచాయి. అభివృద్ధి కోణంలో దాని పాత్ర ఏమిటి? ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం ఎంత? అనే ప్రశ్నలు మాత్రం చర్చకు రాకుండా ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. రాజధాని అంటే కేవలం శాసనసభ, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కాదు. పరిపాలన, విధాన రూపకల్పన, పెట్టుబడులు, విద్య, వైద్యం, సేవారంగం, సాంకేతిక రంగాలు పరస్పరం అనుసంధానమయ్యే కేంద్రం. ప్రపంచంలోని అనేక ప్రణాళికాబద్ధ నగరాల అనుభవం కూడా ఇదే విషయాన్ని చెబుతోంది.ఒక సమర్థవంతమైన రాజధాని తన సరిహద్దులకే అభివృద్ధిని పరిమితం చేయకుండా, చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలకు కూడా కొత్త ఊపును అందించగలగాలి. ఆ కోణంలో చూస్తే, అమరావతి విజయాన్ని నిర్మించిన భవనాల సంఖ్యతో కొలవడం సరైన ప్రమాణం కాదు. ప్రభుత్వ సంస్థలు ఎంత స్థిరంగా పనిచేస్తున్నాయి? ప్రైవేట్ పెట్టుబడులను ఎంతవరకు ఆకర్షించగలిగింది? సేవారంగం ఎంత విస్తరించింది? విద్యా, వైద్య సంస్థలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయి? నైపుణ్యాధారిత ఉద్యోగాలకు ఎంత మేర అవకాశాలు సృష్టించబడ్డాయి?... ఈ ప్రశ్నలే అమరావతి అభివృద్ధి విలువను నిర్ణయిస్తాయి.ఒక రాజధాని నగరం నిర్మాణం అంటే ప్రభుత్వ కార్యాలయాలను ఒక చోటుకి తరలించడం మాత్రమే కాదు. ఒకచోట కేంద్రీకృతం చేయడమే కాదు. పరిపాలనా వ్యవస్థ స్థిరపడిన చోట నిర్ణయాల వేగం పెరుగుతుంది. ప్రభుత్వ శాఖలు, నియంత్రణ సంస్థలు, న్యాయవ్యవస్థ, ప్రజా సేవలకు సంబంధించిన అనేక సంస్థలు ఒకదానితో మరొకటి సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడుతుంది. దాని ప్రభావం క్రమంగా ప్రభుత్వ వ్యవస్థను దాటి ప్రైవేట్ పెట్టుబడులు, సేవారంగం, ఉపాధి అవకాశాల వరకు విస్తరిస్తుంది. అందుకే ఒక రాజధాని నగర విజయాన్ని నిర్మించిన భవనాల సంఖ్యతో కాదు; అక్కడ ఏర్పడిన సంస్థల బలంతో కొలవాలి.దక్షిణ కోస్తా అభివృద్ధి కథలో అమరావతి ఒక ప్రత్యేక అధ్యాయం. దీనిని కేవలం ప్రభుత్వ కార్యాలయాల సమాహారంగా చూస్తే దాని పూర్తి విలువ అర్థం కాదు. ఒక రాజధాని నగరం పరిపాలనకు కేంద్రంగా మారవచ్చు. కానీ విద్య, వైద్యం, పరిశోధన, సాంకేతికత, సేవారంగం కలిసినప్పుడే అది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను కొత్త దిశగా నడిపిస్తుంది. సుమారు 217 చదరపు కిలోమీటర్ల (దాదాపు 53,700 ఎకరాల) రాజధాని నగర ప్రాంతం దీర్ఘకాలిక దృష్టితో రూపొందించబడింది.పరిపాలనతో పాటు నివాసం, విద్య, ఆరోగ్యం, వ్యాపారం, పరిశోధన, సేవారంగం పరస్పరం అనుసంధానమయ్యే నగర నమూనాను ఇది లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్ దృష్టిలో క్వాంటమ్ వ్యాలీ ప్రతిపాదన అమరావతిని క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, డీప్ టెక్నాలజీ, ఆధునిక పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇక అనుసంధానం కూడా అంతే కీలకం. సుమారు 189 కిలోమీటర్ల ప్రతిపాదిత అమరావతి ఔటర్ రింగ్ రోడ్ విజయవాడ––గుంటూరు––తెనాలి పట్టణ సముదాయాన్ని విస్తృత ప్రాంతీయ ఆర్థిక వలయంగా అనుసంధానించే సామర్థ్యాన్ని కలిగి ఉంది.అదే విధంగా ప్రతిపాదిత విజయవాడ––అమరావతి మెట్రో కారిడార్ (సుమారు 35––38 కి.మీ.) విద్య, ఉపాధి, సేవారంగాన్ని మరింత దగ్గర చేసే పట్టణ రవాణా వ్యవస్థగా రూపుదిద్దుకుంటోంది. అయితే అమరావతి విజయాన్ని భవనాల సంఖ్య నిర్ణయించదు. విద్యార్థులను ఆకర్షించే విశ్వవిద్యాలయాలు, ప్రపంచస్థాయి వైద్య సేవలు, పరిశోధన సంస్థలు, స్టార్టప్ ఎకోసిస్టమ్, నాలెడ్జ్ ఎకానమీ, వాటిని కలిపే రవాణా వ్యవస్థ–––ఇవన్నీ కలిసినప్పుడే అది ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుంది.ఏ ప్రాంతమైనా శాశ్వత అభివృద్ధిని సాధించాలంటే భౌతిక మౌలిక సదుపాయాలు మాత్రమే సరిపోవు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు సమాంతరంగా ఎదగాలి. అలాంటి వ్యవస్థ ఏర్పడినప్పుడే స్థానిక యువతకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందడంతోపాటు, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రతిభ, పెట్టుబడులు ఆకర్షితమవుతాయి. ఈ కోణంలో చూస్తే, అమరావతి చుట్టూ విద్యా, వైద్య సంస్థల అభివృద్ధి కేవలం రాజధాని అవసరమే కాదు. దక్షిణ కోస్తా మానవ వనరుల నాణ్యతను పెంచే దీర్ఘకాలిక పెట్టుబడిగా కూడా చూడాలి.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పోటీ క్రమంగా భూమి, భవనాలు, పరిశ్రమల నుంచి జ్ఞానం, పరిశోధన, సాంకేతికత వైపు మారుతోంది. ఈ నేపథ్యంలో అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా నాలెడ్జ్ ఎకానమీకి వేదికగా తీర్చిదిద్దాలనే ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సెమీకండక్టర్ పరిశోధన, డీప్–టెక్ స్టార్టప్‌లు, డిజిటల్ సేవలు వంటి రంగాల్లో దీర్ఘకాలిక సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు విజయవంతమైతే, అమరావతి దక్షిణ కోస్తా ఆర్థిక నిర్మాణానికి మరో కొత్త కోణాన్ని జోడించే అవకాశం ఉంది. అయితే ఈ ప్రయత్నాల విజయాన్ని ప్రకటనలతో కాదు; సంస్థల స్థాపన, పరిశోధన, పెట్టుబడులు, ఉపాధి సృష్టి వంటి స్పష్టమైన ఫలితాలతోనే కొలవాల్సి ఉంటుంది.ఒక్కటే. దాని అభివృద్ధి ప్రభావం గుంటూరు––కృష్ణా ప్రాంతానికే పరిమితమవుతుందా? లేక తూర్పు గోదావరి నుంచి నెల్లూరు వరకు మొత్తం దక్షిణ కోస్తాలో పెట్టుబడులు, సేవారంగం, విద్య, వైద్య రంగాల విస్తరణకు దోహదపడుతుందా? ఒక రాజధాని నిజమైన విజయాన్ని దాని పరిపాలనా సరిహద్దులు నిర్ణయించవు.

# బోరుగడ్డ అనిల్ మెరుపు దీక్ష

**గుంటూరు, ఆగస్టు 5:**తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నివాసం ముందు వైసీపీ సానుభూతిపరుడు బోరుగడ్డ అనిల్ కుమార్ సంచలన ఆందోళనకు దిగారు. తనను పార్టీ కార్యాలయం లోపలకు అనుమతించడం లేదని నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలతో అందరికీ షాక్ ఇచ్చారు. తాను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అభిమాని అని, ఆయన కోసం పనిచేసిన తనకు పార్టీలో కనీస గౌరవం లేకుండా చేస్తున్నారని బోరుగడ్డ ఫైర్ అయ్యారు. జగన్ కోసం పనిచేసిన తనపై 22 కేసులు నమోదు చేశారని, తన కంపెనీలు మూసివేతకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన భార్యతో కలిసి జగన్ నివాసం వద్ద బోరుగడ్డ బైఠాయించడంతో కలకలం చెలరేగింది. వైసీపీ అధినేత జగన్ రెడ్డి నివాసం, పార్టీ కేంద్ర కార్యాలయం ముందు అనూహ్యంగా బోరుగడ్డ అనిల్ కుమార్ భార్యతో కలిసి బైఠాయించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైసీపీ అభిమానిగా ఎన్నో త్యాగాలు చేసిన తాను అధినేతను కలుస్తానంటే పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సజ్జల కోటరీతో తనను రౌడీషీటర్ అంటూ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై రౌడీషీట్ లేదని హైకోర్టు చెప్పినా, వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డి మాత్రం బోరుగడ్డ రౌడీషీటర్ అంటూ మాట్లాడుతున్నారని, ఆయనకు నోటీసులు పంపానని వెల్లడించారు. ఈ సమయంలో గతంలో తాను



కారుమూరు వెంకటరెడ్డితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను మీడియాకు వినిపించారు తాను పార్టీ కోసం కష్టపడ్డానని, 9 నెలలు జైలులో ఉన్నానని అయినా తనను పార్టీ ఆఫీసులోకి రానీయడం లేదన్నారు. దళితులు మా మేనమామలు అని చెప్పే జగన్ రెడ్డి ఈ విషయంలో కల్పించుకోవాలని డిమాండ్ చేశారు. తనపై సజ్జల రామకృష్ణారెడ్డి కుట్ర పన్నుతున్నారని, ఈ విషయాలు ఏవీ ఆయనకు తెలియవని ఆరోపించారు. తమకు జగన్ రెడ్డి మాత్రమే నాయకుడు అని, సజ్జల నాయకుడు కాదని వ్యాఖ్యానించారు. ఇస్త్రీ బట్టలు వేసుకుని పార్టీ కార్యాలయంలో కూర్చునే సజ్జలకు ఇక్కడ పనేమీ లేదన్నారు. తమలాంటి వారు పార్టీ కోసం కష్టపడుతున్నామని, కేసులు పెట్టించుకుని రోడ్డు మీదపడ్డామని వాపోయారు. జగన్ సతీమణి భారతి, తల్లి విజయమ్మను అవమానించారనే తాను బయటకు వచ్చానని, అయినా అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీసుకు రమ్మని నాలుగు గంటలు కూర్చోబెట్టారని అయినా జగన్ రెడ్డిని కలవనీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, వైసీపీ అభిమానిగా చెప్పుకుంటున్న బోరుగడ్డ ఆకస్మికంగా నిరసనకు దిగడంతో తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద కలకలం చెలరేగింది. అంతేకాకుండా పార్టీలో జగన్ తర్వాత ఎక్కువ ప్రాధాన్యం ఉండే పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జలపై అత్యంత తీవ్ర వ్యాఖ్యలతో బోరుగడ్డ విమర్శలు గుప్పించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నడూలేని విధంగా బోరుగడ్డ ఇలా ఆందోళనకు దిగడం వెనుక కారణాలు ఏంటి అనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉండగా, ఆ పార్టీ సానుభూతిపరుడిగా చెప్పుకుంటూ సోషల్ మీడియాలో బోరుగడ్డ చేసిన వ్యాఖ్యలు, ప్రత్యర్థులపై దారుణ దూషణలతో వైసీపీకి తీవ్ర నష్టం జరిగిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బోరుగడ్డపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదు కావడం, 9 నెలలు జైలులో ఉండటం తెలిసిందే. ఆ తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్న బోరుగడ్డ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. వైసీపీలో తనకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన ఆందోళన చేయడం వెనుక పార్టీపై అసంతృప్తా లేక పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి వైఖరికి నిరసన అనేది తెలియాల్సివుందని అంటున్నారు

### మున్సిపల్ అభివృద్ధి పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్‌నగర్, ఆగస్టు 5(స్కైన్యూస్ ):**జిల్లాలోని మున్సిపాలిటీలలో టి యు ఎఫ్ ఐ డీసీ మరియు యు ఎఫ్సీ నిధుల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, జడ్చర్ల, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మున్సిపాలిటీలో వ్యర్థాల శుద్ధి (వెస్ట్ ట్రీట్‌మెంట్) ప్లాంట్ల ఏర్పాటు, లెగసీ వ్యర్థాల తొలగింపునకు చేపడుతున్న బయో మైనింగ్ పనులు, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, తాగునీటి సరఫరా అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.అలాగే యు ఎఫ్ ఐ డీసీ మరియు యు ఎఫ్సీ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి, ఎక్కడా జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి మున్సిపాలిటీలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మహబూబ్నగర్ మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ గిరీష్, దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్, భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

### కేసుల్లో నేతలు...

# కిం కర్తవ్యం...

**విజయవాడ, ఆగస్టు 5:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులు, కీలక నేతలు వరుసగా క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని ముందస్తు బెయిళ్ల కోసం హైకోర్టు మెట్లు ఎక్కడం లేదా అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూకబ్జా, డెత్ సర్టిఫికెట్ల ఫోర్జరీ కేసుల విచారణ నెదుర్కొనడం, గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కిడ్నాప్ వివాదంలో చిక్కుకోవడం, మహిళా ఎస్ఐపై దౌర్జన్యం ఆరోపణలతో ఆముదాలవలస ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లడం వంటి వరుస ఘటనలు విపక్షాన్ని తీవ్ర ఆత్మరక్షణలో పడేశాయి.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. ఆర్కే రోజా, కైలే అనిల్ కుమార్, విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నాయకులు సైతం రకరకాల క్రిమినల్ కేసులు, అరెస్టు భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే పోలీసులు, యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు బనాయిస్తున్నారని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న కేసులు ఎక్కువగా రాజకీయాలకు సంబంధం లేనివి. భూక్రమబద్ధీకరణ పత్రాల ఫోర్జరీ, బ్రతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చూపించడం , సివిల్ తగాదాల్లో అపహరణలు , ఆన్–డ్యూటీ మహిళా పోలీసులపై భౌతిక దౌర్జన్యాలు వంటి తీవ్రమైన నాన్–బెయిలబుల్ క్రిమినల్ కేసులు .గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన నాయకులు, ప్రభుత్వం మారిన తర్వాత కూడా తమ పాత ధోరణినే కొనసాగించడం. స్థానిక అధికార యంత్రాంగంపై భౌతిక దాడికి దిగడం లేదా చట్టవ్యతిరేక భూ లావాదేవీలలో భాగస్వాములు కావడం ద్వారా స్వయంగా కూటమి ప్రభుత్వానికి లీగల్ ఆధారాలను



అందించి ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో సానుభూతి కోసం వైఎస్సార్‌సీపీ ఎంచుకున్న వ్యూహాత్మక రాజకీయ బాధితులుగా నిలిచే స్ట్రాటజీ కూడా కావొచ్చని భావిస్తున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామని, ప్రభుత్వం కావాలనే కేసులు పెడుతోందని ప్రజల్లో చూపించుకోవడం ద్వారా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం ఉంది. అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత క్రిమినల్ ఆరోపణలు ఉన్న కేసుల్లో ఈ పొలిటికల్ విక్టిమ్ కార్డ్ సరిగ్గా పనిచేయదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. సామాన్య ప్రజలు భూకబ్జాలు, కిడ్నాప్ కేసులను పొలిటికల్ వెండెట్టాగా చూడటానికి సిద్ధంగా లేకపోవడమే వైఎస్సార్‌సీపీ నరేటివ్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారిందని అంటున్నారు. ఈ వరుస అరెస్టులు, ముందస్తు బెయిళ్ల కొట్టివేత పరిణామాలు వైఎస్సార్‌సీపీ కేడర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో నడిపించే ప్రధాన నాయకులే రోజులు, వారాల తరబడి అజ్ఞాతంలోకి వెళ్లడం లేదా కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండటంతో స్థానిక శ్రేణుల్లో నాయకత్వ శూన్యత ఏర్పడుతోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కనీసం నిరసన ప్రదర్శనలు చేసేందుకు కూడా వెనకడుగు వేసేలా ఈ చట్టపరమైన చర్యలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తన డిఫెన్సివ్ మైండ్‌సెట్ నుండి బయటపడటం అత్యంత క్లిష్టంగా మారనుంది. చట్టబద్ధమైన నేరాలకు, రాజకీయ కక్షసాధింపు చర్యలకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ లీగల్, మీడియా విభాగాలు విఫలమవుతున్నాయని స్పష్టమవుతోంది. సరైన క్రిమినల్ రక్షణ ప్రణాళికలు లేకుండా, అధిష్ఠానం ఇచ్చే రాజకీయ హామీలను మాత్రమే నమ్ముకుని క్షేత్రస్థాయిలో దూకుడు ప్రదర్శిస్తున్న ఇన్‌ఛార్జ్‌లు చివరకు న్యాయపరమైన సంక్షోభంలో మునిగిపోతున్నారన్న అభిప్రాయం ఎక్కువగా ఆ పార్టీలో వినిపిస్తోంది.

## బిజినెస్

### రూ.5 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద.. వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో చర్చలు ఉంటాయని ప్రకటించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. దాంతో చమురు ధరలు మరోసారి దిగొచ్చాయి. విదేశీ మదుపర్ల పెట్టుబడులు కలిసొచ్చాయి. దాంతో సూచీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపద ఒక్క సెషన్‌లోనే రూ.5 లక్షల కోట్ల మేర పెరిగింది. ఇవాళ ఉదయం సెన్సెక్స్ 78,883.34 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,094.64) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,895.10 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి సెన్సెక్స్ 544.39 పాయింట్లు లాభపడి 78,639.03 వద్ద ముగిసింది. నిఫ్టీ 390.70 పాయింట్లు పెరిగి 24,774.30 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.31 వద్ద ఉంది. సెన్సెక్స్ 30లో ఇండిగో, టీసీఎస్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, ఐటీసీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, టాటాస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 83.83 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,054.64 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### యాపిల్ కీలక నిర్ణయం!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ వేగంగా విస్తరిస్తూ.. సైబర్ సెక్యూరిటీ రంగంపైనా ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో.. టెక్ దిగ్గజం యాపిల్ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీ పరిశోధకులు ఒకేసారి సమర్పించగలిగే సెక్యూరిటీ రిపోర్టుల సంఖ్యపై పరిమితి విధించింది. దీనికి ప్రధాన కారణం.. చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ సహాయంతో పెద్ద ఎత్తున భద్రతా లోపాలకు సంబంధించిన సమస్యలు రావడమే. దీంతో ప్రతి రిపోర్టును పరిశీలించడం యాపిల్ బృందానికి భారంగా మారిందని కంపెనీ తెలిపింది. యాపిల్‌లో ప్రతి సెక్యూరిటీ రిపోర్టును నిపుణులు విడిగా పరిశీలించి, అందులో నిజంగా లోపం ఉందా?, లేదా?.. అనే విషయాన్ని నిర్ధారిస్తారు. కానీ.. ఇటీవల ఏఐ సృష్టించిన అనేక రిపోర్టుల్లో వాస్తవానికి సంబంధం లేని లేదా.. కేవలం ఊహాజనిత సమస్యలు ఎక్కువగా ఉండటంతో, వాటిని పరిశీలించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. ఈ కారణంగా నిజమైన భద్రతా లోపాలను గుర్తించి వాటికి పరిష్కారం చూపే ప్రక్రియ ఆలస్యం కావచ్చని కంపెనీ భావించింది. అందుకే ఒకేసారి ఓపెన్‌గా ఉంచే సెక్యూరిటీ రిపోర్టుల సంఖ్యపై పరిమితి విధించడం జరిగింది. అయితే.. ఏఐ వల్ల ప్రతికూలతలే కాకుండా ప్రయోజనాలు కూడా ఉన్నాయని యాపిల్ చెబుతోంది. కొన్ని ఏఐ సిస్టమ్‌లు మ్యాక్‌ఓఎస్‌లో చాలా తక్కువ సమయంలోనే 50కు పైగా సంభావ్య భద్రతా లోపాలను గుర్తించాయి. వాటిలో కొన్ని చాలా కీలకమైనవిగా ఉండటంతో యాపిల్ వెంటనే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ల ద్వారా వాటిని పరిష్కరించింది.

## ప్రమాదాల నివారణలో కీలక అడుగు..
# దశలవారీగా వీ2వీ వ్యవస్థ

ఇంటర్నెట్ డెస్క్: ప్రమాదాల నివారణ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రోడ్డు భద్రతలో భాగంగా వాహనాలు పరస్పరం ఢీకొట్టకుండా వాహనాలు ఒకదానితో ఒకటి మాట్లాడుకునేలా వెహికల్ టు వెహికల్ కమ్యూనికేషన్ (వీ2వీ) సిస్టమ్‌ను దశలవారీగా అమలు చేయనుంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్‌ను కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ జారీ చేసింది. వీ2వీ వ్యవస్థలో భాగంగా.. వాహన వేగం, స్థానం, ప్రయాణ దిశ, యాక్సిలరేషన్ వంటి తదితర రియల్ టైం సమాచారాన్ని సమీపంలోని వాహనాలు పంచుకుంటాయి. దీంతో ప్రమాదకర పరిస్థితుల్లో డ్రైవర్లకు లేదా వాహన సిస్టమ్స్‌కు ముందుగానే హెచ్చరికలు అందుతాయి. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుంది. దీంతో ప్రమాదాల నివారణకు అవకాశం ఉంటుంది. ముసాయిదా ప్రకారం.. వెహికల్ టు ఎవ్రీథింగ్ సాంకేతికత ఆధారంగా వీ2వీ వ్యవస్థ పనిచేస్తుంది. మొబైల్ నెట్‌వర్క్‌పై ఆధారపడకుండా ప్రత్యేక రేడియో ఫ్రీక్వెన్సీల ద్వారా వాహనాలు పరస్పరం సందేశాలు మార్చుకుంటాయి. ఇందుకోసం 5.875 +ఎఓ నుంచి 5.925 +ఎఓ బ్యాండ్‌ను కేటాయించారు. 2027 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత తయారయ్యే ఎల్, ఎం, ఎన్ కేటగిరీల వాహనాల్లో ఒకవేళ వీ2వీ కమ్యూనికేషన్ సిస్టమ్స్ అమర్చినట్లయితే అవి ఏఐఎస్-230 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కానీ తప్పనిసరి కాదు. 2028 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత తయారయ్యే ఈ మూడు కేటగిరీల వాహనాలకు మాత్రం వీ2వీ కమ్యూనికేషన్ సిస్టమ్ అమర్చడం తప్పనిసరి. ఈ నిబంధనల అమలుకు వాహన తయారీ సంస్థలు సిద్ధం కావడానికి గానూ దశలవారీ అమలు విధానం తీసుకొస్తున్నట్లు కేంద్రం ముసాయిదాలో పేర్కొంది.



## అస్సాం ప్రజలకు అండగా నీతా అంబానీ: రూ.21 కోట్ల విరాళం!

అస్సాంలో భారీ వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు.. రిలయన్స్ ఫౌండేషన్ అండగా నిలిచింది. రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అస్సాం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.21 కోట్ల విరాళాన్ని ప్రకటించారు. వరదలతో నష్టపోయిన ప్రతి కుటుంబం పట్ల తనకు ఎంతో బాధ ఉందని, అస్సాం ప్రజలు ఒంటరిగా లేరని నీతా అంబానీ భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రంలో కొనసాగుతున్న రిలయన్స్ సహాయక చర్యలకు అదనంగా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్ బృందాలు అస్సాంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సహాయక కార్యక్రమాలు చేపడుతున్నాయి. ముఖ్యంగా శివసాగర్, చరైడియో జిల్లాల్లో అవసరమైన కుటుంబాలకు ఆహారం, తాగునీరు, ఆరోగ్య సేవలు, అత్యవసర వసతి వంటి సహాయాన్ని అందిస్తున్నారు. వాటర్ ప్యూరిఫికేషన్ యూనిట్ల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాల పునరుద్ధరణ, కమ్యూనిటీ కిచెన్ల నిర్వహణతో పాటు వంటరా బృందాల ద్వారా పశువులకు వైద్య సహాయం కూడా అందిస్తున్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ.. నీతా అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఎప్పుడూ అండగా నిలుస్తున్న రిలయన్స్ సహాయం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని అన్నారు. వరదల సమయంలో మనుషులతో పాటు పశువులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని రిలయన్స్‌కు చెందిన వంటరా (ఖుఋఖఞఖు) బృందాలు గ్రామాల్లో పశువుల కోసం వైద్య సహాయం, సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. స్థానిక అధికారులు, గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ప్రాంతాలకు సహాయాన్ని చేరవేస్తున్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది ప్రజలు ప్రయోజనం పొందారని రిలయన్స్ ఫౌండేషన్ తెలిపింది.




## నితీష్ రాణాపై ప్రతీకారం తీర్చుకున్న దిగ్వేష్ రాఠీ

పురానీ ఢిల్లీ 6 స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ రాఠీ, వెస్ట్ ఢిల్లీ లయన్స్ బ్యాటర్ నితీష్ రాణా మధ్య గత సీజన్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో జరిగిన వివాదానికి ఆసక్తికరమైన ముగింపు లభించింది. గత సీజన్ ఎలిమినేటర్‌లో రాఠీ, రాణా ఒకరినొకరు కవ్వించుకోగా.. రాణా బ్యాట్‌తో పైచేయి సాధించాడు. ప్రస్తుత సీజన్‌లో భాగంగా ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరు మరోసారి ఎదురెదురుపడగా.. రాణాను ఔట్ చేసి రాఠీ రివెంజ్ తీర్చుకున్నాడు. ఈ ప్రతీకార పర్వం క్రికెట్ అభిమానులను అమితంగా ఆకర్షించింది. వివరాల్లోకి వెళితే?.. గత సీజన్ ఎలిమినేటర్‌లో రాణా-రాఠీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రాఠీ బంతి వేయడానికి వచ్చి చివరి క్షణంలో ఆగడంతో రాణా కూడా అదే తరహాలో స్పందించాడు. ఆ తర్వాత రాఠీ బౌలింగ్‌లో రాణా భారీ సిక్సర్ కొట్టి, అతడి నోట్‌బుక్ సెలబ్రేషన్‌ను అతడికే అప్పజెప్పాడు. ఆ మ్యాచ్‌లో రాణా 55 బంతుల్లో అజేయమైన 134 పరుగులు చేసి వెస్ట్ ఢిల్లీకి విజయాన్ని అందించాడు. ఆ వివాదానికి సంబంధించి అప్పుడు రాఠీ మ్యాచ్ ఫీజులో 80 శాతం, రాణా 50 శాతం జరిమానా విధించారు. తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాఠీ రాణాను ఔట్ చేసి, గత సీజన్‌లో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకున్నాడు. 11వ ఓవర్ చివరి బంతికి రాఠీ వేసిన బంతిని రాణా రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించాడు. బంతి బ్యాట్‌కు తగలకుండా ముందు ప్యాడ్‌కు తగలడంతో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. రాణా కేవలం 3 పరుగులకే వెనుదిరిగాడు. గత సీజన్ చెడు అనుభవం దృష్ట్యా రాఠీ సాధారణంగానే సంబరాలు చేసుకున్నాడు. తన స్టయిల్‌లో నోట్‌బుక్ సెలబ్రేషన్ చేసుకోలేదు. అతడు కామ్‌గానే ఉన్నా, పరోక్షంగా రాణాపై ప్రతీకారం? తీర్చుకున్నట్లైంది. ఈ ఉదంతం సోషల్‌మీడియాలో వైరలవుతోంది. మ్యాచ్ విషయానికొస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్ట్ ఢిల్లీ లయన్స్ 180 పరుగులు చేయగా.. పురానీ ఢిల్లీ 17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. పురానీ ఢిల్లీ విజయంలో దేవ్ లక్రా (64), అనూజ్ రావత్ (49 నాటౌట్), లలిత్ యాదవ్ (30 నాటౌట్) కీలకపాత్ర పోషించారు. రాఠీకి కేవలం రాణా వికెట్ మాత్రమే లభించింది.



### ఆసీస్, ఇంగ్లండ్ వల్ల కాలేదు.. చరిత్ర సృష్టించిన బీసీసీఐ!



భారత ఆటగాడు అజింక్య రహానే ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే రిటైర్మెంట్ పొందిన ఆటగాళ్లకు బీసీసీఐ పెన్షన్ అందిస్తుంది. రహానే సీనియర్ టెస్టు క్రికెటర్ కావడంతో, అతడు నెలకు పెన్షన్ కింద రూ. 70వేలు అందుకోనున్నాడు. ఈ సంగతి పక్కనబెడితే క్రికెట్ చరిత్రలో బీసీసీఐ (భారత్), ఈసీబీ (ఇంగ్లండ్), క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ సంపన్న బోర్డులుగా గుర్తింపు పొందాయి. కానీ ఈ మూడు బోర్డుల్లో బీసీసీఐ మాత్రమే రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లకు గౌరవ వేతనం కింద పెన్షన్ అందిస్తుండడం విశేషం. అటు ఆస్ట్రేలియా కానీ.. ఇటు ఇంగ్లండ్ కానీ తమ మాజీ ఆటగాళ్లకు ఎలాంటి పెన్షన్ సౌకర్యం కల్పించడం లేదు. దీంతో క్రికెట్ చరిత్రలోనే మాజీ ఆటగాళ్లకు పెన్షన్ కల్పిస్తున్న ఏకైక బోర్డుగా బీసీసీఐ చరిత్ర సృష్టించింది. బీసీసీఐ అందిస్తున్న పెన్షన్ విధానాన్ని ఒకసారి పరిశీలించి చూద్దాం.

బీసీసీఐ కల్పిస్తున్న పెన్షన్ వివరాలు

??మాజీ క్రికెటర్లు: నెలకు రూ. 58,750
??టెస్టు క్రికెటర్లు: నెలకు రూ. 60 వేలు
??సీనియర్ టెస్టు క్రికెటర్లు: నెలకు రూ. 70 వేలు
??ఫస్ట్ క్లాస్ క్రికెటర్లు: నెలకు రూ. 30 వేల నుంచి 45వేలు
??అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు: నెలకు రూ. 52,500
దేశవాళీ మహిళా క్రికెటర్లు: నెలకు రూ. 45వేలు

ఇక దేశవాళీ క్రికెట్‌లో రాష్ట్రాల వారీగా చూసుకుంటే గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ తమ రాష్ట్రం తరపున రంజీ ట్రోఫీ ఆడిన 150 మంది మాజీ క్రికెటర్లకు పెన్షన్‌తో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచింది. మిగతా రాష్ట్రాల బోర్డులు కూడా తమ మాజీ క్రికెటర్లకు తమకు తోచినంత పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.

## స్పోర్ట్స్

### ఆటగాళ్లకు ఫిట్‌నెస్ సమస్యలు.. చీఫ్ ఫిజియోపైనా బీసీసీఐ నజర్!



ఇంటర్నెట్ డెస్క్: యూకే పర్యటనలో వరుస ఓటముల కారణంగా భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ బృందంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఇప్పటికే జట్టును వీడిన సంగతి తెలిసిందే. గత కొన్నాళ్లుగా ఫీల్డింగ్ దారుణంగా ఉండటంతో భారత జట్టుకు కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను బీసీసీఐ నియమించింది. ఇప్పుడు చీఫ్ ఫిజియో కమ్లేశ్ జైన్ (జష్ట్రఉవట జూష్ట్రఎంఅశీ ఖుఎశ్రీవంష్ట్ర జీఖఉఅ)పైనా బోర్డు దృష్టి సారించినట్లు వార్తలు వస్తున్నాయి. శ్రీలంకతో సిరీస్ అనంతరం ఓ నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నితిన్ పటేల్ స్థానంలో 2022లో కమ్లేశ్ చీఫ్ ఫిజియోగా బాధ్యతలు స్వీకరించారు. అయితే, గత కొద్ది నెలలుగా భారత (ఁఋఎ ×అఎఋ) ఆటగాళ్లు ఎక్కువగా గాయాలపాలు కావడం పెద్ద చర్చకు దారితీసింది. హర్షిత్ రాణా, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్ గాయంతో జట్టుకు దూరమయ్యారు. తాజాగా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా లంకతో టెస్టు సిరీస్ నుంచి వైదొలిగాడు. అంతకుముందు ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో కెప్టెన్ గిల్, గుర్నూర్ బ్రార్ కండరాలు పట్టేయడంతో ఇబ్బంది పడటం చూశాం. ప్లేయర్ల గాయాల విషయంలో చీఫ్ ఫిజియోగా కమ్లేశ్ పనితీరుపై ప్రధాన కోచ్ గంభీర్, కెప్టెన్ గిల్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ సమస్యలతో అత్యుత్తమ టీమ్‌ను బరిలోకి దింపలేకపోతున్నట్లు అసహనం వ్యక్తం చేసినట్లూ వార్తలు వచ్చాయి.

#### సీవోఈపైనా ప్రశ్నలు

చీఫ్ ఫిజియో కమ్లేశ్ జైన్‌తోపాటు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(జూజు) పనితీరుపైనా అనుమానాలు వస్తున్నాయి. బుమ్రా ఫిట్‌నెస్ టెస్టులో పాసైనట్లు తొలుత సీవోఈ ప్రకటన చేసింది. తీరా, ఒక్క రోజు వ్యవధిలోనే అతడి గాయం ఇంకా మానలేదని.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో ఆడటం లేదని వెల్లడించింది. ఇక్కడా మేనేజ్‌మెంట్ సరిగా లేదనే విమర్శలు వస్తున్నాయి. స్క్వాడ్‌లోకి రావాలంటే తీవ్ర పోటీ ఉన్న ఇలాంటి సమయంలో గాయాల వల్ల కెరీర్‌లు డోలాయమానంలో పడే ప్రమాదం ఉందనేది కొందరి వాదన. తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా విషయంలోనూ ఇలాంటి తప్పిదాలే జరిగాయి. దీంతో శ్రీలంకతో టెస్టు సిరీస్ అనంతరం కోచింగ్ బృందంతోపాటు ఫిజియో, టీమ్ డాక్టర్ స్థానాల్లోనూ కొత్తవారు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం టీమ్ డాక్టర్‌గా రిజ్వాన్ ఖాన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# ‘ది ప్యారడైజ్’తో నాని కొత్త రికార్డు.. ప్రీ రిలీజ్ బిజినెస్‌లో కెరీర్ బెస్ట్!



నేచురల్ స్టార్ నాని మార్కెట్ రోజురోజుకూ విస్తరిస్తుండగా, ఆయన నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ విడుదలకు ముందే ట్రేడ్ వర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. థియేట్రికల్ హక్కుల వ్యాపారంలో ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదు చేసిన చిత్రంగా నిలిచే దిశగా దూసుకెళ్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లోనే ఈ చిత్రం థియేట్రికల్ బిజినెస్ రూ.82 కోట్ల నుంచి రూ.84 కోట్ల వరకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో నాని మార్కెట్ స్థాయి మరో మెట్టుకు చేరిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వీశీజఊవం సినిమా నైజాం థియేట్రికల్ హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుమారు రూ.37 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఒప్పందంలో రికవరీ క్లాజ్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ డీల్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ, నిర్మాత సుధాకర్ చెరుకూరి భాగస్వాములుగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. నైజాం ప్రాంతంలోనే ఈ స్థాయి బిజినెస్ జరగడం నాని కెరీర్‌లో అరుదైన మైలురాయిగా భావిస్తున్నారు. కోస్తాంధ్ర హక్కుల కోసం కూడా డిస్ట్రిబ్యూటర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. అక్కడ కూడా సుమారు రూ.35 కోట్ల స్థాయిలో బిజినెస్ పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటు రాయలసీమ (సీడెడ్) హక్కుల విషయంలో నిర్మాతలు రూ.12 కోట్ల నాన్-రిఫండబుల్ అడ్వాన్స్ కోరుతున్నట్లు తెలుస్తోంది. పలువురు డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపుతున్నప్పటికీ, తుది ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో నాని నటించిన ‘హిట్ 3’ సినిమా సుమారు రూ.40 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్‌తో ఆయన కెరీర్‌లో అత్యధిక రికార్డు సృష్టించింది. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’ ఆ సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తూ కొత్త బెంచ్‌మార్క్‌ను నమోదు చేస్తున్నట్లు తెలుస్తోంది. ‘దసరా’, ‘సరిపోదా శనివారం’ వంటి వరుస విజయాలతో నాని పాన్ ఇండియా మార్కెట్ మరింత బలపడిందని ఈ బిజినెస్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ‘ది ప్యారడైజ్’ ను సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదలకు ఒక రోజు ముందు అంటే సెప్టెంబర్ 23న ఇండియా, ఓవర్సీస్ మార్కెట్లలో ప్రత్యేక ప్రీమియర్ షోలను కూడా నిర్వహించనున్నట్లు సమాచారం.



# వీళ్లకు వయసు పెరుగుతోందా? తగ్గుతోందా?

డైట్, గ్లామర్ మెంటైన్ చేయాలంటే సామాన్యులకు కష్టం గానీ సెలబ్రిటీలకు చాలా సింపుల్. ఎందుకంటే కొందరు 50-60 ఏళ్లొచ్చినా సరే యంగ్‌గా కనిపిస్తూ మెస్మరైజ్ చేస్తుంటారు. ఇప్పుడు సెలబ్రిటీ జంట సూర్య-జ్యోతిక కూడా అలానే షాకిచ్చారు. వీళ్లు కలిసి దిగిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత 30 ఏళ్లుగా నటుడిగా చేస్తున్న సూర్య.. ‘విశ్వనాథ్ అండ్ సన్స్’తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. వచ్చే వారం ఈ మూవీ థియేటర్లలోకి రానుంది. దీని ప్రమోషన్లలో ఓ పక్క బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు భార్యతో కలిసి ఓ మ్యాగజైన్ కోసం ఫొటోషూట్‌లో పాల్గొన్నాడు. బ్లాక్ అండ్ వైట్, కలర్ గ్రేడింగ్‌తో ఉన్న ఈ ఫొటోల్లో డిజైనర్ దుస్తుల్లో వీళ్లిద్దరూ కనువిందు చేశారు. ఇవి చూసిన చాలామంది వీళ్లకు వయసు తగ్గుతోందా? అని మాట్లాడుకుంటున్నారు. సూర్య సినిమాలతో బిజీగా ఉండగా జ్యోతిక కూడా సెకండ్ ఇన్నింగ్స్‌లో హిందీలో మూవీస్ చేస్తోంది. కొన్నాళ్ల క్రితం ఈమె ‘సిస్టమ్’ అనే వెబ్ సిరీస్ చేసింది. తెలుగులోనూ స్ట్రీమింగ్ అవుతున్న దీనితో సక్సెస్ అందుకుంది.

# ‘అగధ’ ట్రైలర్ విడుదల.. మంత్ర తంత్రాల రహస్యాలతో ఉత్కంఠ రేపుతున్న ఎంఎస్ రాజు!




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎంఎస్ రాజు మరో విభిన్నమైన కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న మిస్టికల్ థ్రిల్లర్ ‘అగధ’ ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ ఌ్రూ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్నారు. ఆగస్టు 14న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. అందులో భాగంగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను థ్రిల్లింగ్ ప్రపంచంలోకి తీసుకెళ్తోంది. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టరీ, ఆధ్యాత్మికత, మంత్ర తంత్రాల నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. “మంత్ర తంత్ర విద్యలకు అందని శక్తి ఉంది... దాని గురించి నాకు తెలియాలి” అంటూ కామాక్షి భాస్కర్ల చెప్పే డైలాగ్ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమాలో అతీంద్రియ శక్తులు, రహస్యాల చుట్టూ తిరిగే కథ ఉండబోతుందనే సంకేతాలు ఇచ్చారు. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ట్రైలర్‌కు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఉత్కంఠను పెంచేలా ఎంఎస్ రాజు కథనాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. మిస్టరీతో పాటు భావోద్వేగాలు, సస్పెన్స్ అంశాలను సమతూకంగా మేళవించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. కామాక్షి భాస్కర్ల తన పాత్రలో ఎంతో ఎమోషన్‌ను ప్రదర్శించగా, శ్రవణ్ రెడ్డి కూడా కథలో కీలకమైన పాత్రలో ఆకట్టుకునేలా కనిపిస్తున్నారు. వీరితో పాటు ఇతర నటీనటులు కూడా కథకు తగ్గట్టుగా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా అర్థమవుతోంది. ఎంఎస్ రాజు గతంలో కుటుంబ కథా చిత్రాలు, ప్రేమకథలతో విజయాలు అందుకున్నప్పటికీ, ఈసారి పూర్తిగా భిన్నమైన జానర్‌ను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. అతీంద్రియ శక్తులు, మంత్ర తంత్రాలు, పురాతన రహస్యాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకంతో చిత్రబృందం ఉంది. ఇప్పటికే ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. విజువల్స్, కాన్సెప్ట్, కామాక్షి భాస్కర్ల నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ‘అగధ’ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాల్సి ఉంది.


# నాని సమర్పణలో నితిన్ కొత్త చిత్రం ‘అలియాస్ రుక్మిణీ’ టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి రేపిన మేకర్స్!

హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి ‘అలియాస్ రుక్మిణీ ’ అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ‘గరం గోపాల్’, ‘ఆమెకు ఆమెంటే ఇష్టం’, ‘వత్రం వెంకన్న’ వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా ‘రుక్మిణి’ అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది.ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ “ఆమె నా భార్య” అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. ‘అలియాస్ రుక్మిణి’ అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది. నితిన్ కెరీర్‌లో ఇది మరో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రం అని తెలుస్తోంది. రొమాన్స్, కామెడీ, ఎమోషన్స్‌తో పాటు ఒక ప్రత్యేకమైన కాన్సెప్ట్‌ను ఈ సినిమాలో మేకర్స్ చూపించబోతున్నట్లు గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది.నాని సమర్పణలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గతంలో నాని నిర్మాణంలో వచ్చిన పలు చిత్రాలు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకాదరణ కూడా పొందాయి. దీంతో ‘అలియాస్ రుక్మిణి’ కూడా కంటెంట్ ఆధారిత చిత్రంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. త్వరలోనే హీరోయిన్, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన పూర్తి వివరాలను చిత్రబృందం ప్రకటించనుంది. టైటిల్ గ్లింప్స్‌తోనే ఆసక్తిని పెంచిన ‘అలియాస్ రుక్మిణి’ ప్రేక్షకులను ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.



# సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. రామమందిర విరాళాల చోరీ, విద్యార్థులపై లాఠీఛార్జ్ అంశాలపై సమాధానాలు ఇవ్వడానికి భయపడి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇలా చేస్తూ పార్లమెంటును అవమానిస్తున్నారని విమర్శించారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఈ రెండు అంశాలపై చర్చ జరగాలని ఖర్గే డిమాండ్ చేశారు. అయితే, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న ఖర్గే కూడా ఈ విషయాన్ని సభలో లేవనెత్తినప్పటికీ, ఆయనకు మాట్లాడే అవకాశం లభించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు సంబంధించిన విలువైన కానుకలు, నగదు విరాళాలు, భూమి కొనుగోళ్లు, నిర్వహణలో నిధుల దుర్వినియోగంపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. "ఇది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి సంబంధించిన విషయం. ఈ ట్రస్ట్ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వంతోనే జరిగింది, దీనికి సంబంధించిన ప్రకటనను స్వయంగా ప్రధాని మోదీ సభలో చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ట్రస్ట్‌కు 70 ఎకరాలకు పైగా భూమిని అప్పగించింది. భూమి పూజ నుంచి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం వరకు ప్రతి ముఖ్యమైన సందర్భంలోనూ మోదీ స్వయంగా హాజరయ్యారు. ఇటువంటి పరిస్థితుల్లో, కానుకల చోరీతో సహా వచ్చిన తీవ్రమైన ఆరోపణల విషయంలో ప్రధాని బాధ్యత నుంచి తప్పించుకోలేరు. ఇప్పుడు ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ ఇతర దర్యాప్తు సంస్థలు ఎక్కడ ఉన్నాయో ఆయన సభకు



చెప్పాలి. శ్రీరాముని పేరుతో దోచుకునే వారు దేశం మొత్తానికి క్షమాపణ చెప్పాలి. దేశాన్ని తప్పుదోవ పట్టించడం మానుకోవాలి." అని ఆయన అన్నారు.

అనంతరం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడిన ఖర్గే, సభ సజావుగా సాగేందుకు మోదీ, షా సభకు రావాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు. "మేము ఈ అంశాలపై చర్చించాలని అనుకుంటున్నాము. ఉభయ సభల్లోనూ చర్చకు అనుమతించాలని మేము చైర్మన్, స్పీకర్‌ను కోరుతున్నాము. రామమందిర విరాళాల సొమ్ము అపహరణ, విద్యార్థులపై లాఠీఛార్జ్? గురించి చర్చిస్తే వాస్తవాలు వాటంతటవే బయటపడతాయి. కానీ ఏదో కారణం వల్ల ప్రభుత్వం భయాందోళనలకు గురైనట్లు కనిపిస్తోంది. అంతేకాకుండా హోంమంత్రి అమిత్ షా కూడా సభకు రావడం లేదు. వారికి భయమైనా ఉండాలి. లేదా సభకు రాకపోవడం ద్వారా పార్లమెంటును అవమానించాలని వారు భావిస్తుండాలి." అని ఖర్గే ఆరోపించారు. ఈ అంశాలపై లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు తెలుపుతూ పార్లమెంటు కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారు. వీటిపై సమాధానం డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు భవన ఆవరణలో నిరసనలు చేపట్టాయి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి.

**వారిని క్షమిస్తున్నానని పేర్కొంటం సరికాదు**

రాహుల్ గాంధీ మరోవైపు, దేశంలోని విద్యార్థులు తీవ్రమైన బాధలో ఉన్నారని, వారికి ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి తప్ప, వారిని క్షమిస్తున్నానని పేర్కొనటం సరికాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. తనను గానీ దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులను గానీ క్షమించడానికి ప్రధాని ఎవరని ప్రశ్నించారు. ఆ హక్కు ఆయనకు ఎవరిచ్చారని నిలదీశారు. దిల్లీలో జరిగిన మాజీ ఎంపీ వైకో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్, కేంద్రంపై విరుచుకుపడ్డారు. విద్యావ్యవస్థలో పారదర్శకత కరవై తీవ్ర ఆవేదనతోనే విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. పరీక్షలు పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రధాని, ఆందోళన చేస్తున్న విద్యార్థులను క్షమిస్తున్నానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశ చరిత్రను ఆర్ఎస్ఎస్ తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోందని, అందుకే ఈ పోరాటం జరుగుతోందని రాహుల్ తెలిపారు.

# ఆపరేషన్ త్రిశూల్

దేశం విడిచి పారిపోయిన నేరస్థులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. 2019 నుంచి 2026 వరకు మొత్తం 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వీరిలో ఉగ్రవాదులు, గ్యాంగ్‌స్టర్లు, ఆర్థిక నేరస్థులు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు, హత్యలు, అత్యాచారాలు పోక్సో చట్టం కింద నేరాలకు పాల్పడిన వారు కూడా ఉన్నారని తెలిపింది. ఇదే సమయంలో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన సుమారు రూ. 17874 కోట్ల విలువైన ఆస్తుల్ని ప్రభుత్వ ఏజెన్సీలు అటాచ్ (జప్తు) చేసినట్లు హోం శాఖ స్పష్టం చేసింది. పరారైన ఆర్థిక నేరగాళ్లకు (ఫ్యుగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్) సంబంధించిన కేసుల్లో రూ. 18762 కోట్లను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. హోం శాఖ గణాంకాల ప్రకారం అత్యధికంగా 2025లో పరారీలో ఉన్న 70 మంది నేరస్థుల్ని భారత్‌కు తీసుకొచ్చారు. 2026లో మాత్రే జులై వరకే ఏకంగా 45 మంది అప్పగింత పూర్తయింది. అంతకుముందు 2024 సంవత్సరంలో 43 మంది, 2023లో 37 మంది, 2022లో 40, 2021లో 23, 2020లో ఏడుగురు, 2019లో 9 మందిని భారత్‌కు తీసుకువచ్చినట్లు పేర్కొంది.

**ఏయే నేరాల్లో ఆరోపణలు?**

భారత్‌కు రప్పించిన 274 మంది పరారైన నేరస్థులు వివిధ రకాల దారుణమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరిలో 62 మంది హత్యలు, దోపిడీలు, హింసాత్మక నేరాల్లో నిందితులుగా ఉండగా, 53 మంది అత్యాచారాలు, పోక్సో కేసుల్లో; 42 మంది గ్యాంగ్‌స్టర్ కార్యకలాపాల్లో; 18 మంది మానవ అక్రమ రవాణా, కిడ్నాప్ కేసుల్లో నిందితులుగా ఉన్నారు. మరో 17 మంది ఉగ్రవాదం, దేశద్రోహం, నార్కో టెర్రర్ కేసుల్లో; 16 మంది డ్రగ్స్, బీఎన్ఎస్ కేసుల్లో నేరస్థులుగా ఉన్నారు. స్మగ్లింగ్, నకిలీ కరెన్సీ, సైబర్ నేరాల్లో 12 మంది, ఆర్థిక మోసాల కేసుల్లో 9 మంది నిందితులుగా ఉన్నారు.

**ఆపరేషన్ త్రిశూల్- రెడ్ కార్నర్ నోటీసులు**




పరారీలోని నేరస్థుల్ని గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ త్రిశూల్ చేపట్టింది. ఇక్కడ శాటిలైట్ లొకేషన్ వివరాలు, డిజిటల్ ఫుట్‌ప్రింట్లు, నిఘా వ్యవస్థల ఆధునిక సాంకేతికత సహాయంతో విదేశాల్లో పేర్లు, గుర్తింపులు మార్చుకొని దాక్కున్న నిందితుల్ని గుర్తించగలిగామని తెలిపింది. సీబీఐ, ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రా (=రాఅ), ఎన్ఐఏ, ఈడీ, విదేశాంగ శాఖ (ఎంఈఏ), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ (ఐ++×), రాష్ట్ర పోలీసు శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేసింది. దీనిని హోల్ ఆఫ్ గవర్నమెంట్ విధానంగా అభివర్ణించింది. ఇంకా ఇంటర్‌పోల్ సహకారంతో గత మూడేళ్ల కాలంలో 501 కంటే ఎక్కువగా రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయగా, 2026లోనే ఇప్పటివరకు 182 నోటీసులు జారీ అయ్యాయి. మరోవైపు దేశంలోని 1400 కంటే ఎక్కువ పోలీస్ ఏజెన్సీలను ఇంటర్‌పోల్‌తో అనుసంధానించేందుకు భారత్‌పోల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా అంతర్జాతీయంగా సమాచార మార్పిడి సమయం గణనీయంగా తగ్గింది.

**తహవ్వూర్ రాణా అప్పగింత అతిపెద్ద విజయం!**

అమెరికా నుంచి 26/11 ముంబయి దాడి నిందితుడు తహవ్వూర్ హుస్సేన్ రాణాను భారత్‌కు తీసుకురావడం దేశం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని హోం శాఖ పేర్కొంది. క్లిష్టమైన ఉగ్రవాద కేసుల్లో భారత్ అనుసరించిన న్యాయపరమైన, దౌత్యపరమైన ప్రయత్నాలకు ఇది ఉదాహరణగా నిలిచిందని తెలిపింది. జమ్మూకశ్మీర్‌లో విదేశాల నుంచి నడిచే నార్కో-టెర్రరిజం నెట్‌వర్క్‌లను ఛేదించడంలోనూ ఈ చర్యలు కీలకంగా మారాయని తెలిపింది. పరారీలో ఉన్న నేరస్థులు కేవలం పాత కేసులకే పరిమితం కాదని, వారు దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, శాంతి భద్రతలకు నిరంతర ముప్పుగా ఉంటారని హోం శాఖ స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పరారీలో ఉన్న నేరస్థుల అప్పగింతను జాతీయ ప్రాధాన్యత అంశంగా తీసుకున్నట్లు తెలిపిన హోం శాఖ, ఇందులో భాగంగానే 2018లో ఫ్యుగిటివ్ ఎకనామిక్ అఫెండర్స్ చట్టాన్ని తీసుకొచ్చినట్లు గుర్తుచేసింది.

# ఈ వారం చివర్లో కర్ణాటక, కేరళలో దంచికొట్టనున్న వానలు

ఈ వారం చివర్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేసింది. అలాగే కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో బలమైన గాలులు వీస్తాయని పేర్కొంది. తీరప్రాంత కర్ణాటకలో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఆయా రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడటం, వరదలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడవచ్చని హెచ్చరించింది. అందుకే కొండ ప్రాంతాలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ రుతుపవన కాలంలో దేశవ్యాప్తంగా 12 శాతం లోటు వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. రానున్న వారాల్లో మధ్య, పశ్చిమ భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల తీవ్రత తగ్గుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తర, తూర్పు, ఈశాన్య భారతదేశంలో మరోసారి ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా ఇప్పటికే అనేక వరదలతో అతలాకుతలం అయ్యాయని, కేరళలో కొండచరియలు విరిగిపడ్డాయని స్పష్టం చేసింది. పలు రాష్ట్రాల్లో వర్ష సంబంధిత విపత్తులు ఏర్పడ్డాయని వెల్లడించింది.

**నార్త్ ఇండియా**

ఐఎండీ ప్రకారం, జూన్ 1- ఆగస్టు 3 మధ్య దేశంలో సాధారణంగా కురవాల్సిన 472.6 మి.మీల వర్షపాతానికి బదులుగా 416.3 మి.మీల వర్షపాతం మాత్రమే నమోదైంది. దీంతో భారత్‌లో 12 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గత మూడేళ్లలో అత్యంత వేడైన ఆగస్టు రాత్రిని నమోదు చేసిన నేపథ్యంలో దేశ రాజధాని దిల్లీకి ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం దిల్లీలో మరోసారి వర్షం కురిసే అవకాశం ఉంది. మారుతున్న రుతుపవన సరళి కారణంగా రానున్న రోజుల్లో ఉత్తర భారతదేశంలో వర్షపాతం ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, ఈదురు గాలులతో కూడిన విస్తారమైన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రానున్న మూడు రోజుల పాటు జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 9 వరకు భారీ వర్షాలు కొనసాగవచ్చని ఐఎండీ పేర్కొంది. పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ, యూపీలలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

**తూర్పు భారతదేశం (ఈస్ట్ ఇండియా)**

రానున్న ఆరు రోజుల్లో బంగాల్, సిక్కిం, ఒడిశా, ఝార్ఖండ్, బిహార్‌లలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆయా రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఝార్ఖండ్, బిహార్, ఒడిశాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, బంగాల్, సిక్కింలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ భారీ వర్షాల వల్ల వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**ఈశాన్య భారతదేశం**

అసోం, మేఘాలయల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మణిపుర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో కూడా రానున్న కొద్ది రోజుల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది. కాగా, ఇటీవలే పడిన భారీ వర్షాల కారణంగా అసోంలో 87 మంది చనిపోయారు. ఏడు జిల్లాల్లో 1.28 లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. మరోవైపు, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, ఆయా రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఇదే సమయంలో కొంకణ్, గోవా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ అంచనా వేసింది. కేరళ కూడా చురుకైన నైరుతి రుతుపవనాల ప్రభావంలోనే కొనసాగుతోంది. రానున్న రోజుల్లో కేరళ, మహేతో పాటు తీరప్రాంత కర్ణాటక, లక్షద్వీప్‌లలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు-2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్-15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం స్పష్టం చేసింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, దేశ రక్షణకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తేల్చిచెప్పారు. చైనాకు చెందిన 'నొరింకో' సంస్థ నుంచి 236 ఎస్‌హెచ్-15 శతఘ్నుల కొనుగోలుకు పాకిస్థాన్ 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. 2022 నుంచి వీటి సరఫరా ప్రారంభం కాగా, భారత్ సరిహద్దులకు ఎదురుగా ఉన్న గుజ్రాన్‌వాలా, సియాల్‌కోట్, జలాల్‌పూర్ జట్టాన్ సెక్టార్లలో వీటిని మోహరించారు. ముఖ్యంగా షకర్‌గఢ్ బల్జ్ సమీపంలో వీటిని అధికంగా కేంద్రీకరించారు. రాకెట్ సాంకేతికత సాయంతో ఇవి 50 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ప్రస్తావించిన జైస్వాల్, ఆనాడు పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పామని గుర్తుచేశారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీఓకే) ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలను ఆయన 'పూర్తి బూటకం'గా అభివర్ణించారు. ప్రజల అసమ్మతిని అణచివేసేందుకు పాకిస్థాన్ బలప్రయోగం చేస్తోందని, జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 90 మంది పౌరులు మరణించారని ఆరోపించారు. తమ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను తక్షణమే నిర్మూలించాలని ఆయన పాకిస్థాన్‌ను డిమాండ్ చేశారు.

## 'ఆ వాహనాలకు నో పెట్రోల్'




థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. విచారణలో భాగంగా మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ విధానాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని నిరాకరించేలా ఓ పైలట్ ప్రాజెక్టు రూపొందించాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం దిశానిర్దేశం చేసింది. దేశంలోని రహదారులపై తిరుగుతున్న వాటిలో సగానికిపైగా వాహనాలకు బీమా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. అయితే పైలట్ ప్రాజెక్ట్ ద్వారా బీమా లేని వాటికి బంకుల్లో ఇంధనం నిరాకరించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయని సుప్రీం కోర్టు పేర్కొంది. బీమా లేని వాహనాలను గుర్తించడం, మరోవైపు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉందా?లేదా అనే విషయం యజమానులకు తెలియజేయడంలో దోహదపడుతుందని పేర్కొంది. జాతీయ రహదారులపై భారీ సంఖ్యలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, టోల్ ప్లాజాల వద్ద ఏర్పడుతున్న పొడవైన క్యూల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఇటువంటి కారిడార్లలో పైలట్ ప్రాజెక్టులను అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

## 'అభిజిత్ దీప్కేకు జడ్ ప్లస్ భద్రత కల్పించాలి'

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'కాస్ట్రైబ్ మహాసంఘ్' ఫెడరేషన్ డిమాండ్ చేసింది. భద్రత కల్పించకపోతే నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారే మాదిరిగానే ఆయన కూడా హత్యకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. దీప్కే ప్రాణాలకు ముప్పు ఉందని వారు తెలిపారు. "అభిజిత్ దీప్కే విద్యా రంగంలోని కుంభకోణాలు, అవినీతికి వ్యతిరేకంగా గళం ఎత్తడమే కాకుండా, ఆ రంగంలోని వ్యవస్థను మార్చడానికి కూడా కృషి చేస్తున్నారు. గతంలో వివిధ రంగాల్లో వ్యవస్థాగత మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించిన వారు హత్యకు గురయ్యారు. డాక్టర్ నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారే మాదిరిగానే అభిజిత్ దీప్కే కూడా హత్యకు గురయ్యే అవకాశం ఉంది." అని కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ పేర్కొంది. "దీప్కేకు జడ్ -ప్లస్' భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రపతికి, మహారాష్ట్ర హోం శాఖకు కాస్ట్రైబ్ ఉద్యోగుల ఫెడరేషన్ లేఖ రాసింది. అభిజిత్ దీప్కే లక్షలాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతినిధిగా మారారు. కాబట్టి ఆయన భద్రత అత్యంత కీలకం. ముఖ్యంగా దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన తర్వాత ఆయనకు బెదిరింపులు వస్తున్నందున ఇది మరింత అవసరం. దీప్కే భద్రత విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు '-ప్లస్' భద్రత కల్పించాలి." రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్‌సంఘచాలక్ డాక్టర్ మోహన్ భగవత్ యువతతో జరుపుతున్న సమావేశంపై స్పందిస్తూ అభిజిత్ దీప్కే ఆ సంస్థను విమర్శించారు. "యువతతో మమేకం కావాల్సిన అవసరాన్ని వారు ఆలస్యంగానైనా గుర్తించడం మంచి పరిణామం. అయితే, వారు నిజంగా యువతతో కలవాలని అనుకుంటే యువకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలి. యువ విద్యావంతులైన నాయకత్వం ముందుకు రాకపోతే ఇటువంటి పరిస్థితులు పెద్దగా ప్రయోజనం ఉండదు. చర్చ జరగడం సానుకూలమే అయినప్పటికీ, కొత్త, సమర్థవంతమైన నాయకులను ముందుకు తీసుకురావడానికి ప్రత్యామ్నాయం లేదు. మహాత్మా గాంధీ హత్యకు సంబంధించిన భావజాలంపై ఆరోపణలు ఎదుర్కొన్నవారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అభిప్రాయాలను వ్యతిరేకించినవారు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు." అని దీప్కే పేర్కొన్నారు. ఆగస్టు 5, 6 తేదీల్లో ఛత్రపతి శంభాజీనగర్‌లో 'కాక్రోచ్ జనతా పార్టీ' కోర్ కమిటీ సమావేశం జరుగుతుందని అభిజిత్ దీప్కే ప్రకటించారు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల ఫలితాలు, ఉద్యమాన్ని సమీక్షించడం, అలాగే భవిష్యత్తు కార్యాచరణను ఖరారు చేయడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137